




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 255 | ది. 17-12-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## 92 ఏళ్ల వృద్ధురాలు రాజధాని నిర్మాణానికి లక్ష విరాళం



**అమరావతి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** అమరావతి రాజధాని నిర్మాణానికి 92 ఏళ్ల వృద్ధురాలు రాష్ట్ర ప్రభుత్వానికి విరాళం అందించారు. తుళ్లూరు మండలం, అనంతవరం గ్రామానికి చెందిన బండ్ల వెంకటరత్నం అనే వృద్ధురాలు సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబును కలిసి రూ.1 లక్ష చెక్కును అందించారు. రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పడుతున్న శ్రమకు తోడ్పాటునందించాలని తాను భావించి ఈ విరాళాన్ని అందించినట్లు వెంకటరత్నం తెలిపారు. రాజధాని కోసం చొరవ చూపి చురుకుగా ముందుకొచ్చినందుకు ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు.

## మంగళగిరికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- నేడు ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం
- మంగళగిరిలోని ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ముర్ము



**మంగళగిరి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర పర్యటన ఖరారైంది. ఈ నెల 17న మంగళగిరిలో జరగనున్న ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ముందుగా ఉదయం 11.30 గంటలకు విజయవాడ చేరుకుని 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఈ స్నాతకోత్సవంలో 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పట్టాలు ప్రదానం చేయనున్నారు. ప్రత్యేకంగా నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలను అందించనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో మంగళగిరి పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశఆరు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి సాయంత్రం 4.15కు విజయవాడ నుంచి హైదరాబాద్ బయల్దేరుతారని అధికార వర్గాలు ప్రకటించాయి.

# పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్ళు

- 2025, ఏప్రిల్ నాటికి 16, 400 ఎకరాల భూసేకరణ పూర్తి చేయాలనీ లక్ష్యం
- ఆర్ అండ్ ఆర్ 2026 నాటికి పూర్తి చేయాలనీ ప్రణాళిక సిద్ధం.

**పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రజల జీవనాడి - ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**








**ఏలూరు/ పోలవరం,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పోలవరం ప్రాజెక్ట్ ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ తో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు.. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తిచేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026 నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్ లోగా పూర్తి చేస్తామన్నారు గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే, , జూన్ నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్ ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014 నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400 కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41 . 15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23 టీఎంసి ల నీరు అందుబాటులోకి వస్తు ఒదన్నారు. , అందించవచ్చన్నారు. నదులు అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు. అదేవిధంగా కృష్ణా నది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనగచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలో ని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. 2014 - 19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేశానని, ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించనున్నారు. అప్పర్, లోయర్ డాం గ్యాప్ 1, , గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అప్పట్లో రు. 440 కోట్లతో పూర్తి చేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు.

## జాబ్ క్యాలెండర్ మేరకు నోటిఫికేషన్లు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఉద్యోగ ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షల నిర్వహణ చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నట్లు వివరించారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని.. దశలవారీగా భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. జాబ్ క్యాలెండర్ మేరకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు.

## ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ (73) కన్నుమూత



**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన రెండు వారాల క్రితం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడం వల్ల జాకీర్ హుస్సేన్? తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అయితే ఆయన చనిపోలేదని, పరిస్థితి విషమంగా ఉందని, చికిత్స అందుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు. తాజాగా ఆయన మరణాన్ని ధ్రువీకరించారు. జాకీర్ మృతి పట్ల పలువురు సంతాపం తెలుపుతున్నారు.

## అన్న కోసం పవన్ త్యాగం - నాగబాబు శాఖలు ఖరారు..!!



**విజయవాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** మెగా బ్రదర్ నాగబాబు మంత్రిగా ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం అవుతోంది. రాజ్యసభ ఛాన్స్ దక్కకపోవటంతో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఈ నిర్ణయం పైన కూటమిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇక..నాగబాబు శాఖల ఖరారు పై న చంద్రబాబు - పవన్ చర్చించారు. శాఖలను ఫిక్స్ చేసినట్లు సమాచారం. అదే విధంగా కూటమి పార్టీల నేతల నామినేటెడ్ పదవుల జాబితాను ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది.

**చంద్రబాబు - పవన్ భేటీలో..** ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక భేటీ కీలకంగా మారుతోంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనున్నారు. ఇప్పటికే ఏపీ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యు లన ఎంపిక చేసిన సమయంలో చివరి నిమిషం వరకు రేసులో ఉన్న నాగబాబుకు సీటు దక్కక పోవటంతో మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఇప్పుడు భేటీలో మెగా బ్రదర్ మంత్రివర్గంలోకి ఎంట్రీ ముహూర్తం.. ప్రమాణ స్వీకారం పైన నిర్ణయం తీసుకోనున్నారు. అదే సమయంలో నాగబాబుకు ఆరు నెలల్లోగా ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది.

**నాగబాబుకు దక్కే శాఖలు..** ప్రస్తుతం శాసన మండలిలో వైసీపీ సభ్యులు పలువురు రాజీనామా చేసారు. కానీ, ఛైర్మన్ వాటిని ఇంకా ఆమోదించ లేదు. నాగబాబుకు మంత్రి పదవి ఖరారు వేళ కూటమిలో వచ్చిన స్పందనతో ఇప్పుడు చంద్రబాబు - పవన్ నామినేటెడ్ పదవులను ఖరారు చేయాలని నిర్ణయించారు. అందు లో భాగంగా పిఠాపురం వర్మకు సైతం ఎమ్మెల్సీ ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది. ఇక.. మంత్రి గా నాగబాబుకు ఇచ్చే శాఖల పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేశ్ నిర్వహిస్తున్న టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖలు నాగబాబుకు కేటాయించే అవకాశాలు ఉన్నట్లు పార్టీ ముఖ్యుల సమాచారం.

**పవన్ శాఖల కుదిస్తారా..** తన అన్నకు దుర్గేశ్ కు శాఖలు బదలాయిస్తుండటంతో... తన వద్ద ఉన్న గ్రామీణాభివృద్ధి శాఖ లేదా అటవీ పర్యావరణ శాఖల్లో ఒకటి వదులుకోవటానికి పవన్ సిద్దమైనట్లు సమాచారం. పవన్ నుంచి ఆ శాఖను దుర్గేష్ కు కేటాయించనున్నారు. తొలుత నాగబాబుకు ఎక్సైజ్ లేదా గనుల శాఖ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. కానీ, ఆ రెండు శాఖలు బీసీ వర్గానికి చెందిన కొల్లు రవీంద్ర వద్ద ఉండటంతో..ఆయన వద్ద నుంచి నాగబాబుకు కేటాయిస్తే విమర్శలు వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయంతో ఈ ప్రతిపాదన విరమించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు చంద్రబాబు - పవన్ చర్చల్లో నాగబాబు ప్రమాణ స్వీకారం .. మెగా బ్రదర్ కు శాఖలు .. నామినేటెడ్ పోస్టుల భర్తీ లిస్టు పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# విపత్తు ఏదొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధం - హోంమంత్రి వంగలపూడి అనిత

- గన్నవరం 'ఎన్ఐడీఎం'లో మూడ్రోజుల శిక్షణ సదస్సును ప్రారంభించిన హోంమంత్రి
- జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్ సందర్శన
- ఎన్డీఆర్ఎఫ్ ఉపయోగించే అత్యాధునిక పరికరాల పరిశీలన
- విపత్తు నిధులకు కూటమి ప్రభుత్వంలో ఏ డోకా లేదు

**గన్నవరం/అమరావతి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విపత్తు ఏదొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. విపత్తు నిధులకు కూటమి ప్రభుత్వంలో ఏ డోకా లేదని ఆమె స్పష్టం చేశారు. గన్నవరంలోని ఎన్ఐడీఎం క్యాంపస్ వేదికగా ఏపీలో తొలిసారిగా నిర్వహిస్తోన్న విపత్తు ముప్పు తగ్గింపుపై మూడ్రోజుల శిక్షణ సదస్సును తొలిరోజు ముఖ్య అతిథిగా హాజరై హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ ..రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చినా ఎదుర్కొనేలా సీఎం చంద్రబాబు ఆదేశాలతో అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎన్ఐడీఎమ్ వంటి సంస్థలు ఇస్తున్న శిక్షణను అన్ని శాఖల అధికారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రమాద అంచనా, ముందస్తు అవగాహన, విపత్తులు సంభవించినప్పుడు స్పందనపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హోంమంత్రి పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ తరహాలో ఎస్డీఆర్ఎఫ్ కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని హోంమంత్రి కోరారు. 1300 మంది రాష్ట్ర అధికారులు, 34,000 మంది జిల్లాలలోని క్షేత్రస్థాయి అధికారులతో విడతల వారీగా శిక్షణ అందించి విపత్తు నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేస్తామని హోంమంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై వివిధ శాఖల అధికారులకు మూడ్రోజులపాటు అవగాహన కల్పించుతున్నట్లు హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని తెలిపారు. విజయవాడలో వరదలు ముంచెత్తినప్పుడు ఎన్ఐడీఎమ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాల పనితీరు ఆదర్శంగా నిలిచిందని హోంమంత్రి ప్రశంసించారు. సముద్రంలో వేటగాళ్లను అప్రమత్తం చేసే సాంకేతిక పరికరాలను గత వైసీపీ ప్రభుత్వం మూలన పడేసిందని హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేయడం ద్వారా మత్స్యకారుల ప్రాణాలకు పొంచి ఉన్న హానిని సైతం లెక్కచేయలేదన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్‌ను హోంమంత్రి అనిత సందర్శించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ (ఎన్ఐఎండీ) క్యాంపస్ బావుందని హోంమంత్రి మెచ్చుకున్నారు. తుపాను, వరదల వంటి అత్యవసర పరిస్థితుల్లో క్షణాల్లో స్పందించి సహాయక చర్యలు చేపట్టే బలగాల సంసిద్ధత గురించి ఆరా తీశారు. విపత్తును బట్టి ఎన్డీఆర్ఎఫ్ ఉపయోగించే అత్యాధునిక పరికరాల ప్రదర్శనను తిలకించారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ప్రమాదానికి ఎదురీదే ఎన్డీఆర్ఎఫ్ బలగాల భద్రత గురించి కూడా హోంమంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా, ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ కూర్మనాథ్,కల్నల్ పి.ఎస్.రెడ్డి, ఎన్ఐడీఎం సౌత్ క్యాంపస్ జాయింట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ - 5 జోన్ లో పట్టాలు పొందిన వారికి సొంత ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు

- అమరావతి మాస్టర్ ప్లాన్ ను గతంలో చెప్పిన విధంగానే అమలుచేస్తాం
- వచ్చే 9 తొమ్మిది నెలల్లో అధికారులు అమరావతిలో ఉండేలా నివాసాలు సిద్ధం చేస్తాం
- నీరుకొండలో భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు
- రాజధానిలోని నీరుకొండ పర్యటనలో మంత్రి నారాయణ



**అమరావతి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** అమరావతిలోని ఆర్ - 5 జోన్ లో పట్టాలు పొందిన వారికి గుంటూరు,ఎన్టీఆర్ జిల్లాల్లో స్థలాలు కేటాయిస్తామన్నారు మంత్రి నారాయణ..గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరించిందన్నారు...త్వరలోనే అమరావతి రైతుల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేసారు.మంగళగిరి మండలం నీరుకొండలో మాదల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు..ఎన్నో ఏళ్లుగా పేదలకు సేవ చేస్తున్న ఎంజీఆర్ ట్రస్ట్ ను మంత్రి నారాయణ అభినందించారు.. పేదల కోసం విద్య,వైద్య సేవలందించడాన్ని అభినందించారు.. ప్రభుత్వం కూడా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు..మంగళగిరిలో ఎయిమ్స్ ను గత టీడీపీ ప్రభుత్వంలోనే ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్నామని...రాబోయే రోజుల్లో ప్రఖ్యాత వైద్య సంస్థలు అమరావతికి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి...

**తొమ్మిది నెలల్లో అమరావతిలో అధికారులకు నివాసాలు సిద్ధం చేస్తాం..** రాజధాని కోసం భూములిచ్చిన రైతులను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టిందన్నారు మంత్రి నారాయణ..అయితే గత ప్రభుత్వం అమరావతి పనులు చేయలేదని.. కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు చెల్లించలేదని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లతో గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసి ఇంజినీర్ల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తున్నామన్నారు..ఈ ప్రక్రియ జరగడానికే ఆరు నెలల సమయం పట్టిందన్నారు...అయితే ఇప్పటికే రాజధానిలో 20 వేల కోట్లకు పైగా పనులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది.నాలుగైదు రోజుల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది...

**ఏడాదిన్నర లోగా రోడ్లు పూర్తి చేస్తాం..** రాబోయే 9 నెలల్లో అధికారుల నివాసాలు కూడా సిద్ధం చేస్తాం..గతంలో చెప్పిన విధంగానే రాజధానిని తూ.చ తప్పకుండా పూర్తి చేస్తామని... మూడేళ్లలో రాజధాని నిర్మాణాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు..రాజధాని గ్రామం నీరుకొండలో భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుచేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు మంత్రి చెప్పారు.




# ప్రతి ఒక్కరూ ప్రేమ, దయాగుణం కలిగి జీవించాలి

● ప్రేమ తత్వమే క్రీస్తు తత్వం ● క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర మంత్రి సుభాష్



**రామచంద్రపురం( కాజులూరు ),డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** సమస్త మానవాళి రక్షణ కోసం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, ఆయన కలిగిన ప్రేమ, కరుణ,శాంతి, దయాగుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలనిరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామ చంద్రాపురం నియోజవర్గంలోని పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ కాజులూరు మండలంలోని ఉప్పుమిల్లి చర్చిలో సోమవారం జరిగింది. ఈ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సుభాష్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పెద్ద పండుగ అని, క్రీస్తు జన్మించిన ఈ శుభదినం మీ అందరి జీవితాల్లో వెలుగులు, ఆనందం నిండాలని ఆకాంక్షించారు. యేసుక్రీస్తు పుట్టిన నాటి నుంచి మన కాల గమనాన్ని లెక్కిస్తున్నారని,అందుకే క్రీస్తు పూర్వం..క్రీస్తు శకంగా పిలుస్తారని ఇది క్రీస్తు పుట్టుకకు నిదర్శనంగా మంత్రి సుభాష్ పేర్కొన్నారు. సాటివారి పట్ల క్షమాగుణం,తగ్గింపు జీవితం,దయ,కరుణ చూపిస్తూ క్రీస్తు మార్గంలో నడవాలని సూచించారు.ప్రేమ తత్వమే క్రీస్తు తత్వమని,ఆయన మార్గం ప్రపంచ మానవాళికి అనుసరణీయ మన్నారు.తాను చిన్నతనంలో క్రైస్తవ స్కూల్లో చదువుకున్నారని, యేసు క్రీస్తు తనకిచ్చిన ఒక వాగ్దానం నా నిజ జీవితంలో నెర వేరిందని మంత్రి గుర్తు చేసుకున్నారు.క్రీస్తు జననం ప్రపంచ మానవాళికి సంతోషకరమైన వార్తగా అభి వర్ణించారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్ వేడుకలో రాజబాబు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పాస్టర్ కొమ్ము రాజబాబు మంత్రి సుభాష్ చేతుల మీదుగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో ఆనంద కుమార్, సంతోష్,జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

# పెడన లో పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి



**పెడన,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** అమరజీ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి కార్యక్రమాన్ని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్న మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు పాటు ఆమరణ కఠోర దీక్ష చేసి ప్రాణాలర్పించి మనకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొచ్చిన శ్రీరాములు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చరస్మరణీయులని, శ్రీరాములు ప్రాణత్యాగంతోనే భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని డా. కొల్లూరి చిన్న అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఒకదానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొంపూడి అస్సి ఎస్సి హాస్పిటల్ లోని రోగులకు, స్థానిక అమ్మ ఫుడ్ ఫౌండేషన్ లోని వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఉత్సవములు కమిటీ కన్వీనర్ కొల్లూరి చంటి సభ్యులు ఉదయగిరి గోపాల్ తాడిపర్తి సునీల్ ఉరిమి సతీష్ భవిరిశెట్టి రాఘవరావు కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కవి సోమన్నకు మంత్రాలయంలో సన్మానం





**మంత్రాలయం,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పెద్దకడబూరు మండల పరిధిలోని కంబద హాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్నను అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 142వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో ఆ సంస్థ అధినేత డా.కత్తిమండు ప్రతాప్,విచ్చేసిన శ్రీ శ్రీ కళావేదిక కార్యవర్గం, కవులు, కళాకా రులు,ప్రముఖులు పరిమళ విద్యా నికేతన్ పాఠశాల, మంత్రాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వీరు రచించిన "అనుబంధాలు"పుస్తకాన్ని కవులు, పాఠకు లు,పాత్రికేయ మిత్రుల సమక్షంలో పరిచ యం చేయడం జరిగింది. అనతి కాల వ్యవ ధిలో 60పుస్తకాలు వ్రాసి ముద్రించిన గద్వాల సోమన్న విశేష కృషిని ప్రశంసించి,సత్కరించటం విశేషం.ఈ కార్యక్రమంలో కవులు,కళాకారులు మళేకర్ నాగజ్యోతి,డా.బల్లారి ఉమాదేవి, సువర్ణ జోషి,శోభామణి, జి.ఈశ్వరి, డి. కేశవయ్య,ఆరెకటికె నాగేశ్వరరావు, పద్య కవి ఈశ్వరప్ప, సామాజిక కార్యకర్త నీలకంఠ,పి.వీరాచారి మరియు పాత్రికేయ మిత్రులు మున్నగువారు పాల్గొన్నారు.

# నేడు డిసి ఛైర్మన్ గా బాధ్యతలు తీసుకోనున్న చంద్రమోహన్ రావు



**పెడన,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** కమలాపురం డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఛైర్మన్ గా నల్లమోతు చంద్రమోహన్ రావు మంగళవారంనాడు బాధ్యతలు తీసుకోనున్నారు. ఈయన కమలాపురం. నీటివినియోగదారుల సంఘం అధ్యక్షునిగా ఇప్పటికీ ఎన్నికై ఉన్నారు. ఈ పదవిని జనసేనకు కేటాయిస్తూ బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ లు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తమ కుటుంబానికి ఈ పదవిని కేటాయించినందుకు జనసేన నియోజకవర్గం నాయకుడు నల్లమోతు రఘురాం ఎంపీ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంఘస్తుల ప్రార్థనాలతో గృహప్రవేశం

● ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు





**విస్సన్నపేట,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పీఎం వనజాక్షి రాజేష్ దంపతులు నిర్మించుకు న్న నూతన ప్రవేశ కార్యక్రమంలో సంఘస్తులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం సంఘ పెద్ద పాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రీన్ రిబ్బన్ కట్ చేసి తొలి అడుగు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాన్ బాబు బేబీ ఆనందవల్లి దంపతులు, డెన్ని ఇజ్రాయిల్, భాస్కరరావు ,మాజీ ఎండిఓ శామ్యూల్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ వైసీపీ సీనియర్ నాయకులు తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి ,జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి గ్రామ సర్పంచి సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు పుట్రేల సర్పంచ్ స్వాతి, చాట్రాయి మండలం వైసిపి సీనియర్ నాయకులు రాఘవరెడ్డి వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు విస్సన్నపేట పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎన్ వి కుటుంబరావు గెజిటెడ్ నాన్ గెజిటెడ్ స్థాయి అధికారుల అనధికారులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# పది సూత్రాల ప్రాతిపదికగా శాఖల పనితీరు ఉండాలి

● స్వర్ణాంధ్ర ఏ 2047 జిల్లాస్థాయి లక్ష్యాల సాధనకు కృషిచేయాలి

● రియల్‌టైమ్ గవర్నెన్స్, పీజీఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి తదితర 10 సూత్రాల ఆధారంగా రూపొందిన డాక్యుమెంట్‌కు సంబంధించి జిల్లాస్థాయి కార్యాచరణలోని లక్ష్యాల సాధనకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సూత్రాలపై ప్రత్యేక దృష్టితో శాఖలు తమ రోజువారీ కార్యకలాపాలు సాగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టీజీ), పీజీఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని.. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సాంకేతికత అనుసంధానంతో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారంచుడుతోందని.. ఇందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ) వృద్ధికి సమన్వయంతో పనిచేయాలని.. వ్యవసాయ, అనుబంధ రంగాలతో పాటు పారిశ్రామిక, సేవారంగాల్లో మరింత అభివృద్ధికి అవకాశమున్న అంశాలపై దృష్టిసారించాలని సూచించారు. జిల్లాలో పర్యాటకం అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయని, ఈ దిశగా కూడా ఆలోచించాలన్నారు.

**పీజీఆర్ఎస్‌కు 108 అర్జీలు:** సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ లక్ష్మీశ ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారికి సూచనలు చేసి, అర్జీదారులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మొత్తం 108 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ అర్జీలు 39 వచ్చాయి. పురపాలక, పట్టణాభివృద్ధికి సంబంధించి 15, పోలీస్ 11, పంచాయతీరాజ్‌కు సంబంధించి 7, విద్య 5, డీఆర్డీఏ 4, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ 3, ట్రైబల్ 3, ఐసీడీఎస్ 3, సివిల్ సప్లై 2, ఉపాధి కల్పన 2, ఎల్డియం 2, మార్కెటింగ్ 2, విభిన్నప్రతిభావంతులు, ఆర్ డబ్ల్యు ఎస్, హెల్త్ / మెడికల్‌బీ రోడ్లు-భవనాలు, ఫిషరీస్, అటవీ, కోఆపరేటివ్, ఇరిగేషన్, ఆర్ ఎం ఏపీఎస్ ఆర్టీసీ, సర్వే శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సంతృప్తి చెందేలా దరఖాస్తులను పరిష్కరించాలని, రీఓపెన్ కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని, ఎక్కడా నిర్లక్ష్యం అనేది కనిపించకూడదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డి సి వైస్ ఛైర్మన్ రేస్ లో కుంభం రామస్వామి..??

● జనసేన టిడిపి పోటా పోటీ ● నేడు ఎన్నిక



**పెడన,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** బుద్దాలపాలెం నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా కుంభం రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెడన నియోజకవర్గం గూడూరు డిసి పరిధిలో ఈ సంఘం ఉంది. పెడన నియోజకవర్గంలో నాలుగు సంఘాలు బందరు నియోజకవర్గాల మూడు సంఘాలు ఉన్నాయి. దీంతో డిసి ఛైర్మన్ గా ఇప్పటికే గూడూరు మండలానికి చెందిన పోతన స్వామినాయుడుకి కేటాయించారు. డీసీ ఛైర్మన్ ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది గతంలో ఈ పదవిని ఆయన ఒకసారి నిర్వహించారు.ఈ మేరకు మంత్రి కొల్లు రవీంద్ర స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాదులు నిర్ణయం తీసుకున్నారు. ఇలా ఉండగా వైస్ ఛైర్మన్ విషయంలో సస్పెన్సు సాగుతుంది. ఈ పదవి కోసం జనసేన టిడిపి నాయకులు పోటీ పడుతున్నారు. స్వామి నాయుడు ఓసి కాపు కాబట్టి వైస్ ఛైర్మన్ బిసి కి కేటాయించా లనేది కొంతమంది వాదనగా వుంది. జనసేన నుంచి కూడా కాపు సామాజిక వర్గానికి చెందిన అధ్యక్షుడే ఆశిస్తున్నారు. అలా అయితే ఇద్దరూ ఓసి అయిపోతున్నారు. సామాజిక వర్గాల పరంగా చూస్తే బీసీలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. బీసీకి ఇచ్చే పక్షంలో రామస్వామి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఈ విషయంలో మంత్రి కొల్లు రవీంద్ర శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ జోక్యం చేసుకొని వైస్ ఛైర్మన్ పదవి బీసీలకే కేటాయించే విధంగా నిర్ణయం తీసుకుంటారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సోమవారం రాత్రి కి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

# ట్రిపుల్ ఐటీ నూజివీడు మెటలర్జీ ఇంజనీరింగ్ విద్యార్థులు 'కె.సి.పి ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్' కంపెనీ ఉద్యోగానికి ఎంపిక



**నూజివీడు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** నూజివీడు ట్రిపుల్ ఐటీ కాలేజిలోని మెటలర్జీ ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థులు నీలపు శ్రీవాణి, ఎన్. క్రాంతి కుమారి, కె. హేమలత, కె.మమతాంజలి, వై. మంజుల మద్రాసుకు చెందిన కె.సి.పి ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులందరినీ డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులందరూ, సాఫ్ట్ వెర్ ఉద్యోగాల వైపే పరిమితమవడం కాకుండా, కోర్ ఇంజనీరింగ్ బ్రాంచిలలో కూడా మెరుగైన అవకాశాలున్నాయన్న విషయం తెలుసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ట్రిపుల్ ఐటీ విద్యార్థులు మెటలర్జీ విభాగ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి, ఉద్యోగాలను అందిపుచ్చుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం వంద శాతం ఉద్యోగాల కల్పనతో మెటలర్జీ విభాగం విద్యార్థులు ముందంజలో ఉన్నదన్నారు. అనంతరం మెటలర్జీ విభాగాధిపతి డా. బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశానికి మెటలర్జీ విభాగంలో ఉదోగార్థుల కొరత ఉందనీ, ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా నూజివీడు మెటలర్జీ విభాగ విద్యార్థులు రాణించి, అవకాశాలను అందిపుచ్చుకుని స్థిరపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మెటలర్జీ విభాగం ప్రొఫెసర్లు వీరశ్రీను, శివకుమార్, అసోసియేట్ డీన్ జ్యోతిలాల్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు గడువు ఈనెల 23 వరకు పొడిగింపు

● ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచితంగా 3 నెలలు కంప్యూటర్ కోర్సు లో శిక్షణ

**మైలవరం,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకోసం మూడు నెలల పాటు డొమెస్టిక్ బయోమెట్రిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (DOMESTIC BIOMETRIC DATA ENTRY OPERATOR) కంప్యూటర్ కోర్సులో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు గడువును డిసెంబర్ 23 వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇల్ల రవి సోమవారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు గడవు ఈనెల 16 తో ముగిసిందని, అయితే నిరుద్యోగ యువత గడువు పెంచాలని కోరిన పిదప వారి అభ్యర్థన మేరకు మరో వారం రోజులు గడువు పెంచుతున్నట్లు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తోందని మైలవరం పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించా లని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కళాశాల నందు టెన్త్, 10o2, డిగ్రీ ఆపైన అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రత్యేకంగా మూడు నెలల పాటు డొమెస్టిక్ బయోమెట్రిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (DOMESTIC BIOMETRIC DATA ENTRY OPERATOR) కోర్సు లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కోర్సుకు ఎంపికైన విద్యార్థులకు డేటా ఎంట్రీ కోర్సులలో ప్రత్యేక శిక్షణ సౌకర్యం కల్పిస్తామని,జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలియజేశారు.శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు ధృవపత్రాలను అందజేస్తామన్నారు.అభ్యర్థులు పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, ఇమెయిల్ ఐడి, మొబైల్ నెంబర్ డాక్టర్ లకిరెడ్డి హనిమి రెడ్డి డిగ్రీ కళాశాల మైలవరం నందు కళాశాల పని వేళలలో సంప్రదించాలన్నారు.పూర్తి వివరాలకు 8247766718 నెంబర్ ను సంప్రదించా లన్నారు.

# తిరుపతి అన్నమయ్య డాన్స్ అకాడమీ వారి సర్టిఫికెట్లు పంపిణీ



**గుంటూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** నవంబర్ 24 వ తేదీన తిరుపతి, అన్నమయ్య డాన్స్ అకాడమీ వారిచే నిర్వహించబడిన పది నిమిషాల నిరంతర కోలాటం కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లో జరిగింది. ఈ కార్యక్రమంలో గత ఆరు సంవత్సరములు గా గుంటూరుకు చెందిన నక్క పద్మశ్రీ చే నడపబడుతున్న శ్రీ వెంకటేశ్వర కోలాట భజన మండలి తరఫున 29 మంది కోలాట మహిళలు పాల్గొన్నారు. సుమారు 2024 మంది తో 2024 వ సంవత్సరంలో పాల్గొని 10 నిమిషాల పాటు బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటే అన్నమయ్య చార్య కీర్తనకు నిర్విరామంగా కోలాటం ఆడి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించారు. అందుకుగాను సర్టిఫికెట్లను తిరుపతి అన్నమయ్య అకాడమీ తరపున అకాడమీ ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి గుంటూరు వచ్చి నక్క పద్మశ్రీ కి అందజేశారు. అనంతరం సర్టిఫికెట్లను కోలాటం లో పాల్గొన్న బృంద సభ్యులకు అందజేశారు.

# కౌడా బలోపేతానికి చర్యలు...

● ఘనంగా ఛైర్మన్ పదవి స్వీకార మహోత్సవం..





**కాకినాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** కాకినాడ అర్బన్ డవలెప్మెంట్ అథారిటీ(కౌడా) బలోపేతానికి చర్యలు తీసుకుంటామని నూతనంగా ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తుమ్మల రామ స్వామి(బాబు)అన్నారు. తుమ్మల బాబు పదవీ స్వీకార మహోత్సవం ఆదివారం కాకినాడ ఆర్టీవో ఆఫీస్, ఎన్ఎఫ్సిఎల్ రోడ్డు నందు కౌడా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

**భారీ ఊరేగింపు..** తుమ్మల బాబు భారీ ఊరేగింపుతో బయల్దేరి కాకినాడ వచ్చారు.ఆయన వెంట కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు,పలు గ్రామాల ప్రజలు వెంటరాగా స్వగ్రామం పులిమేరు నుండి అట్టహాసంగా సభాస్థలికి వచ్చారు. అడుగడుగునా అభిమానులు పూలదండలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు.కొమ్ముడాన్స్ నృత్యాలు,డప్పు నృత్యాలు,బైక్ ర్యాలీ ఆకట్టుకున్నాయి.

**అపశృతి.. తప్పిన ప్రమాదం..** కౌడా కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభాస్థలి డయాస్ పై పరిమితికి మించి జనం ఎక్కడంతో ఒక్కసారిగా కుప్పకూలింది. యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చిన రాజప్ప, పంతం నానాజీ, పలువురు ప్రముఖులు, మీడియా ప్రతినిధులు వేదికపై ఉండగా అభిమానులు కూడా పైకి రావడంతో ఒక్కసారిగా వేదిక కూలింది. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.ప్రమాణ స్వీకారం సందర్భంగా భారీ ఎత్తున భోజన ఏర్పాట్లు చేశారు.

# మోటారు వర్కర్స్ సమస్యల పరిష్కారానికి కృషి : నూతన అధ్యక్షుడు ఎనిపె శ్రీనివాస్

● లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎనిపె శ్రీనివాస్,మట్టా వెంకటరెడ్డి



**కాకినాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** కాకినాడ మోటార్ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎనిపె శ్రీనివాస్,మట్టా త్రిమూర్తుల వెంకటరెడ్డి,కోశాధికారి పైలా వెంకటరమణతోపాటు కార్యవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాకినాడ నగరంలో స్థానిక వైఎంవిఏ ఫంక్షన్ హాల్లో కాకినాడ మోటార్ లారీ వర్కర్స్ యూనియన్ సమావేశం,లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి దాసరి శ్రీను, సెక్రటరి అల్లం రాజుల ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఆమోదం మేరకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎనిపె శ్రీనివాస్,మట్టా త్రిమూర్తుల వెంకటరెడ్డిలు మాట్లాడుతూ కాకినాడ మోటార్ లారీ వర్కర్స్ యూనియన్ సభ్యుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సహకారంతో వర్కర్ల సమస్యలు పరిష్కారానికి,వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి దాసరి శ్రీను,సెక్రటరీ అల్లం రాజులు మాట్లాడుతూ వర్కర్స్ యూనియన్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని,నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలువురు నూతన అధ్యక్ష కార్యదర్శులను పలువురు పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు లక్కమాని వీరమణికంఠ స్వామి, జాయింట్ సెక్రటరీ మేజర్ల భవాని శంకర్ రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ చప్ప వీరరామ్ కుమార్,గౌరవ అధ్యక్షులు మట్టా సూరిబాబు,గౌరవ సలహాదారు సూర్యచంద్రరావు,తదితరులు పాల్గొన్నారు.

# దేవినేని అవినాష్ రాకతో వైసీపీ ఊపిరి పీల్చుకుంది



**విస్సన్నపేట,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** వైసిపి పరాజయం చెందిన తర్వాత చెట్టుకొక్కళ్లు పుట్టకొకళ్ళు గా ఉంటున్న వైసీపీ శ్రేణులలో యువ నాయకుడు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ రాకతో వైసిపి ఊపిరి పీల్చుకుందని చెప్పాలి.పుట్రేల గ్రామంలో సోషల్ మీడియా కార్యకర్త బేతంపూడి గిద్యోను ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అవినాష్ పరామర్శించారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ద్వారా ఒక లక్ష రూపాయలు పార్టీ నాయకులు ద్వారా మరో లక్ష వెరసి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని గిద్యోను కుటుంబానికి సీనియర్ వైసీపీ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి జెడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి ల చేతుల మీదుగా అందించారు. సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయ పరంగా పార్టీ అండగా ఉంటుంది .రాష్ట్రంలో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు అని అధికారం చేపట్టి ఆరు నెలలు దాటిన రాష్ట్రంలో ఒక సంక్షేమ పథకం అమలు లేదు అని ఆయన అన్నారు .2029లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుంది అని తిరువూరు నియోజకవర్గం వైసిపికి కంచుకోట రానున్న ఎన్నికలలో వైసిపి పార్టీనే గెలిచి చరిత్ర పునరావతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జిల్లా అధ్యక్షునికి బ్రహ్మరథం పట్టారు. ఎనీ టైం ఎనీ ప్లేస్ అండగా ఉంటానన్నారు.

# మాజీ మంత్రికి ఘన స్వాగతం



**విస్సన్నపేట,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతుల గృహ ప్రవేశ కార్యక్రమానికి వచ్చిన మాజీ గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కు ఘన స్వాగతం లభించింది. వైసిపి సీనియర్ నాయకులు తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, విసన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వర రావు దంపతులు పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పుట్రేల సర్పంచ్ స్వాతి దంపతులు, వెంగళ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్



**హైదరాబాద్ :డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్ (ఐ ఎస్ ఏ సి ఏ ) హైదరాబాద్ చాప్టర్ తన వార్షిక సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించి కొత్త బోర్డును ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జీ సిఎస్ శర్మ ఉపాధ్యక్షుడిగా జీ, వీ వంశీకృష్ణ , కోశాధికారిగా సి వెంకట్రామ్, కార్యదర్శిగా రాజ్ పవార్, మెంబర్‌షిప్ డైరెక్టర్‌గా రజనీష్ దాసరి, ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా సతీష్ బొట్ట, ప్రభుత్వ రిలేషన్స్ డైరెక్టర్ గా పవన్ కుమార్ మారెళ్ల , షీలీడ్స్‌టెక్ డైరెక్టర్‌గా అర్ధ వర లక్ష్మి, అకడమిక్స్ డైరెక్టర్‌గా డా. సౌజన్య పొన్నలూరు ఎన్నికయ్యారు. ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్ (ఐ ఎస్ ఏ సి ఏ) హైదరాబాద్ చాప్టర్ 1,200 మంది సభ్యులతో కూడిన లాభాపేక్ష లేని సంస్థ. ఇది విలువను పెంచడంలో, సాంకేతిక ప్రమాదాలను నిర్వహించడంలోఐటి, వ్యాపార నాయకులకు మద్దతు ఇస్తుంది. గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ కంట్రోల్ అసోసియేషన్ బాడీతో అనుబంధించబడి, ఇది భద్రత, ప్రమాదం, పాలనలో నిపుణుల కోసం వాదిస్తుంది.

# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..



**దుండిగల్ డిసెంబర్ 16 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని హనుమాన్ ఆలయంలో సోమవారం ఎర్పాటు చేసిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకొని పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత స్వామి, షామీర్పేట్ హనుమంతరావు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అమర్నాథ్, 24, 25వ వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు నరసింహ, నాయకులు కుంట్ల నందు, అనిల్, కోటేష్, ప్రశాంత్, విష్ణు, నరేష్, అరుణ్, స్థానిక నాయకులు, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని వేగవంతం చేస్తాం - కమిషనర్

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 16 (వార్తాప్రభ)**శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి,ప్రాజెక్టు అధికారులతో కలిసి కమీషనర్ ఇలంబర్తి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతితో పాటు సర్వీసు రోడ్డు నిర్మాణం,ఆస్థుల సేకరణ అంశాలను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి కమీషనర్‌కు వివరించారు.హెచ్ఎండబ్ల్యుఎస్ బ్యాలెన్స్? యుటిలిటీ షిఫ్ట్?కు చర్యలు తీసుకోవాలని సదరు విభాగంతో సమన్వయం చేస్తున్నట్లు,పూర్తి కాగానే సర్వీస్ రోడ్డు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేస్తామని జడ్‌సీ తెలిపారు. ఈ సందర్భంగా



కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ పియర్స్? క్యాప్,డెక్ స్లాబ్ కాస్టింగ్ నిర్మాణ పనుల వేగం చేయాలని,సర్వీసు రోడ్డు పనులకు ఆటంకంగా ఉన్న ఆస్థుల సేకరణను చేపట్టాలని ఆదేశించారు.గచ్చిబౌలి కూడలిని మరింత విస్తరించటం ద్వారా ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దాలన్నారు. రహదారి విస్తరణలో అడ్డుగా ఉన్న కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యాన్మాయ ఏర్పాటు చేయాలని కమీషనర్ స్పష్టం చేసారు.అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సీఈ దేవానంద్,డీసీ ముకుందారెడ్డి,సీపీ శ్యాంకుమార్,రోడ్ వైడనింగ్ అధికారి రవీందర్,ఏసీపీ వెంకటరమణ,ఈఈ మల్లిఖార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# "మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చిన్నపడిశాల కాంగ్రెస్ నాయకులు"



**అడ్డగూడూరు: డిసెంబరు 16 (వార్తా ప్రభ ప్రతినిధి )**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిన్న పడిశాల గ్రామానికి చెందిన గొర్ల లింగయ్య ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది. చిన్న పడిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 10,000/- రూపాయల ఆర్థిక సాయం



అందజేశారు. అనంతరం చిన్న పడిశాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గత కొద్ది రోజుల క్రితం మాజీ సర్పంచ్ యేసురత్నం సస్పెండ్ విషయంలో చిన్న పడిశాల గ్రామానికి చెందిన 50 కుటుంబాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. యేసు రత్నం సస్పెండ్ ను రద్దు చేసిన చేయకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామన్నారు. ఎస్సీ అభ్యర్థిగా చుక్క నరసయ్యను, బీసీ అభ్యర్థిగా ఓర్సు నవీన్ ను, జనరల్ అభ్యర్థిగా ముసుకు బుక్షం రెడ్డిని బరిలోకి దింపుతామన్నారు .50 కుటుంబాల కాంగ్రెస్ నాయకులు ఒకే తాటిపై ఉండి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదులు, మాజీ ఉపసర్పంచ్ సికిందర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ యాధవరెడ్డి, తునికేసి చిన్న ఉపేందర్ రెడ్డి, తునికేసి సోమిరెడ్డి,కాపూరు చంద్రయ్య,కొప్పుల చంద్ర రెడ్డి, సూడిద చిన్న గట్టయ్య, సుడిద పెద్ద గట్టయ్య , సూడిద లింగయ్య, అల్లె సుధాకర్, అల్లె బిక్షమయ్య, సుక్క యాదగిరి, సుక్క ఇస్తారి,మారోజు బ్రహ్మచారి,కాటి చంద్రయ్య, రూపని నరసయ్య, ఇద్దయ్య, నసుబోతు నాగరాజు, నస్నుబోతు భిక్షమయ్య,లింగయ్య,యాదగిరి, రామ నరసయ్య,సోమనర్సయ్య కిష్టయ్య, బుచ్చయ్య, సుధాకర్, రాజారాం, పాపయ్య, యాదగిరి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "అంతర్జాతీయ సేవారత్న" అవార్డు అందుకున్న నడికూడ రఘునాథ్ యాదవ్

- షాద్ నగర్ వాసి నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కిన అరుదైన గౌరవం



**షాద్ నగర్ ,డిసెంబరు 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** అంతర్జాతీయ స్థాయిలో ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా "అంతర్జాతీయ సేవారత్న" అవార్డును రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన నడికూడ రఘునాథ్ యాదవ్-సతీ సమేతంగా తీసుకోవడం జరిగింది. ప్రతి రాష్ట్రం నుండి ఒక్కరిని ఎంపిక చేసే క్రమంలో ఈసారి తెలంగాణ రాష్ట్రం నుండి అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కడం జరిగింది. ఈ యొక్క ఎంపిక బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతం మరియు ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మన్వీర్ సింగ్ పర్చల ఆధ్వర్యంలో నడికుడ రఘునాథ్ యాదవ్ సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజనులకు నిరంతరం సేవలందిస్తూ, నిరుపేదలకు,బీద విద్యార్థిని విద్యార్థులకు, స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా మెలిగే విధంగా ఉన్నవారికి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును, మా యొక్క బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి వారికి అత్యున్నత స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే గౌరవప్రదమైన అవార్డుకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. వారి యొక్క సేవలను మున్ముందు మరెన్నో రకాలుగా విస్తరింప చేయడానికి,వారిని ప్రోత్సహించేందుకు ఇవ్వడమే ఈ యొక్క అవార్డు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా "అంతర్జాతీయ సేవారత్న అవార్డు " గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు తనకు దక్కిన గౌరవం,సమాజంలో ఉన్నటువంటి ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి నా వంతు సహాయంగా కొంత మాత్రమే ముందడుగు వేసిన క్రమంలో, ఇంతటి స్థాయిలో నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా మరెన్నో సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తానని, తను చేయబోయే స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను మీ అందరి సమక్షంలో చేస్తానని రఘునాథ్ యాదవ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ సేవాదత్న అవార్డు నది కూడా రఘునాథ్ యాదవ్ కు రావడం పట్ల బీసీ వర్గాలు మరియు యాదవ సంఘీయులు అభినందనలు తెలిపారు.

# "ఏసు" ఆరాధనలో క్రిస్మస్ వేడుకలు!!

- ఈ నెల 17వ తేదీ సంతోష సమయము
- విద్యుత్ లైట్ల వెలుగులో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు
- ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి

**పెద్దవల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**"ఏసు" ఆరాధనలో క్రిస్మస్ వేడుకలు ఈనెల 17వ తేదీ మంగళవారం సాయంత్రం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు వివరాలను వెల్లడించారు ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి. ఈ నెల 17వ తేదీ సంతోష సమయమును చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ప్రార్థనలు చేస్తూ గడపాలని పిలుపునిచ్చారు ఆ సంస్థ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి డిలైట్. ఈ కార్యక్రమానికి ముఖ్య దైవ సందేశకులుగా క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ వరంగల్ వ్యవస్థాపకులు రేవ




పాల్సన్ రాజు, డైరెక్టర్ జయప్రకాష్ వ్యవహరిస్తారని తెలిపారు. విద్యుత్ లైట్ల వెలుగులో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఆచరనీయమైన ఏసుక్రీస్తు బోధనలు ఉపస్థితిలో విని తరించడానికి క్రీస్తు బిడ్డలందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇతర వివరాల కోసం కార్యక్రమం కోఆర్డినేటర్లు జిమ్మీ బాబు, దయానంద్ గాంధీ, విలాసాగరపు శ్రీనివాసులను సంప్రదించాలని సూచించారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న గ్రూప్ 2 ఎగ్జామ్స్!!

- సెంటర్ల వద్ద అత్యంత పటిష్ట బందోబస్తు ఏర్పాటు
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి :డిసెంబర్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** గ్రూప్ టు ఎగ్జామ్స్ ప్రశాంతంగా జరుగుతున్నట్లు సమాచారం ఇచ్చారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు గ్రూప్ 2 ఎగ్జామ్స్ రెండవ రోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎగ్జామ్ సెంటర్లను సందర్శించారు సీపీ. అనంతరం సీపీ మీడియాతో మాట్లాడుతూ.....పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున 500 మీటర్ల లోపు ఎవరు కూడా గుమిగూడ వద్దని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రంలోకి పంపించినట్లు తెలిపారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ఆన్సర్ షీట్స్ అత్యంత పకడ్బందీ సెక్యూరిటీతో స్ట్రాంగ్ రూమ్ లోకి తరలిస్తామని వివరించారు. ఈ సందర్భంగా సీపీ వెంట పెద్దపల్లి డిసిపి, పెద్దపల్లి ఏసిపి, సిఐ, తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు బియ్యం నిత్యవసర సరుకులు అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ గ్రామంలోని కీర్తిశేషులు లక్ష్మీ గోవిందుల జ్ఞాపకార్థం వారి కుమారుడు మడిపల్లి శ్రీనివాసులు చేతుల మీదుగా షేక్ పుల్లు సాహెబ్, రామిశెట్టి నరసింహారావు నిరుపేద కుటుంబాలకు బియ్యం నిత్యావసర సరుకులను ఇచ్చారు ఆర్థిక సహాయ సహకారాలకు ఎదురుచూస్తున్న తరుణంలో తమవంతుగా మానవ దృక్పథంతో ఆర్థిక సహాయ ధర్మదాతగా బియ్యం, నిత్యవసర సరుకులను అందజేయడం మా కుటుంబానికి ఎంతో ఆశీర్వాదకరమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ కిసాన్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు పైడా రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు

# 79 షార్ట్ ఫైరర్ ఖాళీలకు కౌన్సిలింగ్!!

- ఆర్జీవన్ ఇంచార్జ్ ఎస్ఓ టు జిఎం ఆంజనేయ ప్రసాద్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 79 షార్ట్ ఫైరర్ పదవి కోసం గోదావరిఖని టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ నందు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ అంత ఆర్జీవన్ ఇంచార్జ్ ఎస్ఓ టు జిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి సమక్షంలో కొనసాగినది. సీనియారిటీ ప్రకారం 28 మంది ఉద్యోగులకు వివిధ ఏరియాలో అత్యంత పారదర్శకంగా పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. రామగుండం ఏరియా వన్, టూ, త్రీ, భూపాలపల్లి ఏరియా ఉద్యోగులు కౌన్సిలింగులో పాల్గొన్నట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు రామగుండం ఏరియా 1 అధికార ప్రతినిధి.

# నేడు ఉద్యమకారుల ఫోరం సన్నాహక సమావేశం...

**వలిగొండ: డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఈనెల 21 మధ్యాహ్నం



12 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం,బాగ్ లింగంపల్లి, హైదరాబాదులోతెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సు రాష్ట్ర కన్వీనర్ కళాకారుల విభాగం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు యెల్ల పోశెట్టి నాయకత్వాన జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ నేడు మంగళవారం మధ్యాహ్నం ఒకటి గంటలకు మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సన్నాక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్,సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రాయల్ బ్రిటిష్ స్టైల్ థీమ్‌తో కె పార్టీ ఫ్యాషన్ షో

- లయన్ కిరణ్ ఆధ్వర్యంలో బ్రిటిష్ థీమ్‌తో కె పార్టీ
- ఫ్యాషన్, గ్లామర్ ఎలిగెన్స్‌తో మెరిసిన ప్రత్యేక వేడుక



**హైదరాబాద్ : డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ లో ప్రతి సంవత్సరం కొత్త కొత్త థీమ్ లతో జరుగుతున్న కె స్టైల్ పార్టీ ఈ సంవత్సరం కూడా అత్యంత ఆసక్తి చూపిన,కె పార్టీ ప్రియులకు తన కొత్త ఆలోచన తో లయన్ డాక్టర్ కిరణ్, సుచిరిండియా గ్రూప్ సీఈఓ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు బల్గేరియా గౌరవ కన్సల్, తన ప్రతిష్టాత్మక కె పార్టీని రాయల్ బ్రిటిష్ స్టైల్లో నగరంలో



నిర్వహించారు. ఈ అద్భుత వేడుక, ఫ్యాషన్ షో తో పాటు సొగసుతో కూడిన వినోదానికి అందించారు. ఈ కార్యక్రమంలో సినిమా ప్రముఖులు, వ్యాపారవేత్తలు, మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అతని అనుపమమైన శైలి, ఆకర్షణీయమైన వ్యక్తిత్వానికి ప్రసిద్ధుడైన డాక్టర్ కిరణ్, తన కీర్తి, దృక్పథం ఎందుకు ప్రశంసనీయం అనే విషయాన్ని మరోసారి నిరూపించారు. చాలా వినూత్నంగా ఆలోచించి సరికొత్త థీమ్, సర్‌ప్రైజ్‌లు ఈ ఈవెంట్‌ను మరిచిపోలేని ఓ గొప్ప



అనుభవంగా మార్చాయి. కె పార్టీ, మరోసారి హైదరాబాద్ లో హాట్ టాపిక్ గా నిలిచింది వచ్చే సంవత్సరం కె పార్టీ మరో ఎడిషన్ కోసం ఆసక్తి ఇప్పటికే మొదలైంది. తన సృజనాత్మకత, వినూత్నతకు ప్రసిద్ధుడైన లయన్ కిరణ్, మరొక విశిష్టమైన, ఉత్సాహభరితమైన థీమ్‌తో తన ఆహ్వానితులను ఆకట్టుకోవడంలో ఎపుడు కొత్త గా ఉంటుంది. వచ్చే సంవత్సరంలో లయన్ కిరణ్ తన విశిష్టమైన పార్టీ ప్రియుల కోసం మరో వినూత్న ఆలోచనలు తీసుకువస్తారో తెలుసుకోవడానికి మరింత ఆసక్తిగా ఉండండి.

# ఎడిటోరియల్

## విజయ్ దివస్ ఎందుకు జరుపుకుంటాం.. భారత్‌కు ఎందుకు ప్రత్యేకం?

అది డిసెంబర్ 16, 1971. పాకిస్థాన్ సైన్యాన్ని తరిమికొడుతూ కార్గిల్‌లో భారతదేశం విజయ పతాకాన్ని ఎగురవేసిన రోజు. అప్పటి నుంచి భారతదేశం డిసెంబర్ 16ను విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి పాకిస్తాన్ మీద పైచేయి సాధిస్తూనే ఉన్నది. భారతదేశం చేసిన యుద్ధాల్లో 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధానికి ఉన్న ప్రాధాన్యం చాలా గొప్పది. ఆ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత బలగాలు ఓడించాయి. దీని ఫలితంగానే బంగ్లాదేశ్ ప్రత్యేక దేశంగా ఏర్పాటైంది. ఈ యుద్ధం ద్వారానే ఇండియన్ ఆర్మీ, వైమానిక దళం, నావికాదళంతోపాటు ఇతర సాయుధ దళాలు సత్తా చాటాయి. ఈ యుద్ధంతో మన వారి సత్తా ప్రపంచానికి తెలిసిపోయింది. అప్పట్లో బంగ్లాదేశ్ పాకిస్థాన్‌లో భాగంగానే ఉండేది. ఆ భూభాగాన్ని తూర్పు పాకిస్థాన్‌గా పిలిచేవారు. అక్కడి ప్రజలు స్వాతంత్ర్యం కోసం నిత్యం అలుపెరుగని పోరాటాలు చేశారు. ఆ పోరాటం ఉధృతమైన సమయంలోనే 1971 డిసెంబర్ 3న పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభమైంది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్ సైతం పాక్‌తో పోరాడింది. 13 రోజులపాటు యుద్ధం జరిగింది. ఈ పోరులో భారత్ పైచేయి సాధించింది. డిసెంబర్ 16న పాకిస్థాన్ సైన్యం లొంగిపోయి యుద్ధంలో ఓడిపోయినట్లుగా అంగీకరించి చేతులెత్తేసింది. దాంతో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు విముక్తి లభించింది. అప్పటి నుంచి యుద్ధంలో సాధించిన విజయానికి గుర్తుగానే డిసెంబర్ 16ను భారత్, బంగ్లాదేశ్‌లో 'విజయ్ దివస్'గా నిర్వహిస్తున్నారు. 1971లో జరిగిన ఎన్నికల ఫలితాలను పాకిస్థాన్ తొక్కిపెట్టడంతో బంగ్లాదేశ్ విముక్తి అనే అంశం తెరమీదకు వచ్చింది. దాంతో ఈ వివాదం యుద్ధానికి దారితీసింది. పాకిస్థాన్ నుంచి విడిపోయి సొంత దేశంగా ఏర్పాటు చేసుకోవాలని 1971 మార్చి 26న బంగ్లాదేశ్ పిలుపునిచ్చింది. ఆ తరువాతి రోజే వారి స్వాతంత్ర్య పోరాటానికి భారతదేశం పూర్తి మద్దతు ఇచ్చింది. అప్పట్లో పాకిస్థాన్ మిలటరీ బెంగాలీలపై, హిందువులపై ఎన్నో దారుణాలకు పాల్పడింది. ఫలితంగా సుమారు 10 మిలియన్ల మంది ప్రజలు భారతదేశానికి వలస వచ్చారు. బెంగాలీ శరణార్థులను భారత్ ఆహ్వానించి ఆశ్రయం కల్పించింది. పాకిస్థాన్ వైమానిక దళం మన దేశంలో వాయువ్య ప్రాంతాలకు దాడులు దిగడాన్ని భారత్ సీరియస్‌గా పరిగణించింది. ఆ తరువాత భారత్ అధికారికంగా యుద్ధంలోకి దిగింది. 'ఆపరేషన్ చెంగిజ్ ఖాన్'లో భాగంగా ఆగ్రా, తాజ్ మహల్‌లపై దాడులు చేసేందుకు ప్రణాళికలు చేసింది. దాంతో శత్రు దేశాల నుంచి మన కట్టడాలను కాపాడుకునేందుకు తాజ్‌మహల్‌ను ఆకులు, కొమ్మలతో కప్పివేశారు. ప్రతిస్పందనగా భారత వైమానిక దళం సైతం వెస్ట్రన్ ఫ్రంట్‌లో పటిష్ట ఏర్పాట్లు కూడా చేసింది. యుద్ధం ముగిసే వరకు కూడా ఐఏఎఫ్ పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ స్థావరాలపై దాడులు చేసింది. ఇందులో నేవీ కూడా కీలక పాత్ర పోషించింది. ఆపరేషన్ ట్రైడెంట్ పేరుతో కరాచీ పోర్టుపై భారత నావికాదళం డిసెంబర్ 4-5 తేదీల మధ్య రాత్రి దాడులకు పాల్పడింది. దాంతో పాకిస్థాన్ తమ దళాలను భారత పశ్చిమ సరిహద్దు వద్ద మోహరించింది. అప్పటికే భారత సైన్యం పాక్ భూభాగంలోకి దూసుకెళ్లింది. కొన్ని వేల కిలోమీటర్ల పాక్ భూభాగాన్ని స్వాధీనం చేసేసుకుంది. ఈ యుద్ధంలో పాకిస్థాన్‌కు చెందిన 8వేల మంది సైనికులు చనిపోయారు. 25వేల మంది వరకు గాయపడ్డారు. అలాగే.. భారత్‌కు చెందిన 3వేల మంది సైనికులు చనిపోయారు. మరో 12వేల మంది గాయపడ్డారు. తూర్పు పాకిస్థాన్‌లోని ముక్తి బాహిని గెరిల్లా దళాలు భారత బలగాలతో చేతులు కలిపాయి. అవి కూడా భారత్‌తో కలిసి పాకిస్థాన్ సైన్యంతో పోరాడాయి. ముక్తి బాహిని గెరిల్లా సభ్యులకు భారత సైన్యం ట్రైనింగ్ ఇచ్చింది. ఆయుధాలను సైతం అందించింది. అప్పట్లో సోవియట్ యూనియన్ సైతం బంగ్లా విముక్తికి మద్దతు తెలుపగా.. అమెరికా మాత్రం పాక్‌కు సపోర్టుగా నిలిచింది. యుద్ధం తుది దశకు చేరుకునే సరికి పాక్ భారీ నష్టాలను చవిచూసింది. దాంతో జనరల్ అమీర్ అబ్దుల్లా ఖాన్ నియాజీ నేతృత్వంలోని సుమారు 93వేల పాకిస్థాన్ దళాలు భారత దళాలకు లొంగిపోయాయి. 1972లో జరిగిన సిమ్లా ఒప్పందంలో భాగంగా వారికి విముక్తిని కల్పించేశారు. ఈ యుద్ధంలో పాక్ ఆర్మీలో మూడో వంతు మంది సైన్యం చనిపోయింది. భారత ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలు వ్యూహాత్మకంగా పోరాడి.. దాయాది దేశంపై విజయం సాధించాయి. దాంతో అప్పటి నుంచి ఈ రోజున విజయ్ దివస్ నిర్వహించుకుంటున్నాం.

## ప్రభుత్వ వైఫల్యం వల్లే ఎస్ ఏ-1 లెక్కల ప్రశ్నపత్రం లీక్

-వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం, విద్యా శాఖ వైఫల్యం వల్లే సమ్మెటివ్ అసెస్‌మెంట్ (ఎస్ ఏ-1) లెక్కల ప్రశ్నపత్రం లీకైందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. ఈనెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 6 నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఎస్ ఏ-1 పరీక్షలు ప్రారంభం కాగా.. నేడు జరగాల్సిన లెక్కల పరీక్ష వాయిదా పడిందన్నారు. కానీ పరీక్ష వాయిదాకి గల కారణాలు ప్రభుత్వం ఇప్పటివరకు తెలియజేయలేదని మండిపడ్డారు. పైగా పరీక్ష ప్రారంభమైన పది నిమిషాల తర్వాత విద్యార్థులకు ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అసలు పరీక్షలకు ముందుగానే ప్రతి క్వశ్చన్ పేపర్ కూడా ఆన్ లైన్ లో, యూట్యూబ్ లోకి ఎలా వస్తున్నాయని.. ఇది అధికారుల నిర్లక్ష్యం కాదా..? సమాధానం చెప్పాలన్నారు. రెగ్యులర్ ఎగ్జామ్స్ పరిస్థితే ఈవిధంగా ఉంటే.. కామన్ ఎగ్జామ్స్ ప్రశ్నాపత్రాలపై విద్యార్థులందరిలో భయాందోళన నెలకొందన్నారు. దీనిపై తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రభుత్వం కచ్చితంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా- అవగాహన ర్యాలీ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**:- విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా చేయవచ్చని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వసంత రావు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విలువైన విద్యుత్ వృథా కాకుండా చూడాలన్నారు. ఒక యూనిట్ విద్యుత్ ను ఆదా చేస్తే రెండు యూనిట్లను ఉత్పత్తి చేసినట్లేనని పేర్కొన్నారు. విద్యుత్ ను ఆదా చేసి భావి తరాలకు భరోసా నివ్వాలని తెలిపారు. సోలార్ ప్యానెల్ పెట్టుకుంటే విద్యుత్ బిల్లును తగ్గించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. స్టార్ రేటెడ్ గృహోపకరణాలు వినియోగించి విద్యుత్ ను ఆదా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వై.కొండలరావు, జగ్గయ్యపేట, మైలవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె.శ్రీనివాస్, సుధాకర్, డివిజన్ లోని 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు, 70 మంది విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ రిజర్వాయర్ ను త్వరగా అందుబాటులోకి తీసుకురండి

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకు వాటర్ రిజర్వాయర్ లో నీరును త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 40వ డివిజన్, భవానిపురం లారీ స్టాండ్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1.50000 కిలో లీటర్ల సామర్థ్యం గల వాటర్ రిజర్వాయర్ ను త్వరితగతిన ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, శానిటరీ ఆఫీస్ లోని మరమ్మతులను త్వరితగతిన పూర్తిచేయాలని, అవుట్ ఫాల్ డ్రైన్ సరిగ్గా లేకపోవడం గమనించి అతి త్వరగా కట్టించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో 40 డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ శివ రాంప్రసాద్, ఇంజనీరింగ్ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "73" ఫిర్యాదులు.



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించడం తెల్సిందే. ఈ నేపథ్యంలో ఈ సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 73 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 20, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 10, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 6, భూవివాదాలకు సంబంధించినవి 19, మరియు వివిధ మోసాలకు సంబంధించినవి 8,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 10, మొత్తం 73 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.



## సంయుక్త పరిశీలనతో ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, శాఖాధిపతులు సోమవారం సంయుక్త పరిశీలన నిర్వహించారు. అందులో భాగంగా నాల్గవ డివిజన్ లయోలా కాలేజ్ పరిసర ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి శాఖధిపతులే స్వయంగా ఫీల్డ్ లో దిగి ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేయాలని తద్వారా ఒకరికొకరితో సమన్వయం ద్వారా ప్రజలకు ఎటువంటి సమస్యనైనా పరిష్కరించవచ్చని, నగర పరిధిలో ప్రతిరోజు శాఖాధిపతులు, సర్కిల్ పరిధిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ సిటీ ప్లానర్, సచివాలయం పరిధిలో సానిటరీ, ఎమినిటీస్ మరియు ప్లానింగ్ సెక్రెటరీ సంయుక్త పరిశీలన చేయాలని కమిషనర్ ఆదేశించగా, శాఖధిపతులు సర్కిల్ ఆఫీసర్లు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ లో ప్రజల సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్, ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డిగూడెంలో దుప్పట్లు పంపిణీ





**రెడ్డిగూడెం డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**:మండలం, రెడ్డిగూడెం గ్రామంలో గల ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిరుపేదలైన వృద్ధులకు దాతల సహకారంతో సోమవారం నాడు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇక్కడ డే కేర్ సెంటర్ నందు నిరుపేదలైన వారికి నిర్వహిస్తున్న ప్రేమవిందు సందర్భంగా వస్తున్న వృద్ధులు ఈ చలికి తట్టుకోలేక పోతున్నామని చెప్పడంతో గత మూడు రోజులుగా దాతల నుంచి పలు రకాలుగా సేకరించిన దుప్పట్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల, కార్యదర్శి సిహెచ్ హన్న, ఆంధ్రప్రభ రిపోర్టర్ చిట్టూరి ప్రవీణ్, న్యూస్ ఒన్ రిపోర్టర్ బండపల్లి ప్రసాదరావు పాల్గొన్నారు.

## ఆర్థిక పరిస్థితులు సరిలేని వ్యక్తి కి తెదేపా నాయకులు ఆర్థిక చేయూత



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ నాయకులు ఓ వ్యక్తి కి ఆర్థిక చేయూత అందించారు. 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పానిక వెంకట్రావు ఆర్థిక పరిస్థితి బాగోలేదు. విషయం గ్రహించిన తెదేపా నాయకులు అతని కుటుంబ అవసరతల నిమిత్తం రూ 5 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ తెదేపా రాష్ట్ర నాయకులు గుర్రం కొండ, 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లెపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. దీటి ప్రభుదాస్. చుక్క నరేష్. ధనాల శ్రీనివాస్. షేక్ హర్షద్ భాయ్. తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అమ్మవారి సంబరాలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిట్టినగర్ కుండల మార్కెట్ లోని శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారెమ్మ-విశ్వేశ్వర స్వామి దేవస్థానం నుండి ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా అమ్మవారి సంబరాలు నిర్వహించారు. దేవాలయం సమీపంలో నివసిస్తున్న బూడి కృష్ణ, దుర్గ దంపతులు బెజవాడ కనకదుర్గమ్మ కి సంబరాలు మొక్కలు చెల్లించుకొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారెమ్మ-విశ్వేశ్వర స్వామి దేవస్థానం దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా పాల్గొన్నారు. సంబరాలు ప్రారంభించడమే గాకుండా బెజవాడ కనకదుర్గమ్మ ఆలయ వరకూ రవీనా వెంటుండి ఈ సంబరాన్ని నడిపించారు. ఈ కార్యక్రమంలో బూడి కృష్ణ, దుర్గ దంపతుల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, హితులు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు. భక్తి పారవశ్యంతో ఉన్న దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా ని అమ్మవారు అవాహించగా ఆమె పూనకంతో నృత్యం చేశారు. సాంబ్రాణి పొగలు వేసి అమ్మవారి ని భక్తులకు శాంతి పర్చారు.

## ధనుర్మాస ప్రారంభం సందర్భంగా శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా సోమవారం శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాతఃకాల సమయంలో తిరుప్పావై మరియు భక్తులచే గణపతి పూజ పంచగవ్యప్రాసన స్వామివారికి పంచామృతాభిషేకం అనంతరం స్వామివారికి అలంకారము చేసిన తర్వాత నాగవల్లితో సహస్ర నామార్చన కార్యక్రమము నిర్వహించారు. అలాగే సోమవారం సందర్భముగా స్వామి వారికి విశేషంగా పంచామృత అభిషేక కార్యక్రమము మరియు అన్న సమారాధన కార్యక్రమము జరిగింది. అన్న సమారాధన కార్యక్రమకు ఉభయ దాతలు అనుపోజు వెంకట కృష్ణమాచార్యులు దంపతులతో ఈరోజు అన్న సమారాధన కార్యక్రమము నిర్వహించారు. ప్రాత:కాలం నుంచి విశేషంగా భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహకు పాత్రులయ్యారు స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు మరియు అన్న ప్రసాదము స్వీకరించారు.



## ఎమ్మెల్యే వసంత కు కృతజ్ఞతలు తెలిపిన నీటి సంఘాల నూతన పాలకులు



**రెడ్డిగూడెం డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**:మండలంలో జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకులు తెలుగు యువత మండల మాజీ అధ్యక్షులు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) ఆధ్వర్యంలో మైలవరం శాసనసభ్యులు గౌరవనీయులైన వసంత వెంకట కృష్ణ ప్రసాదు ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలుపుతూ రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూనపరాజుపర్వ ఎన్ ఎస్ పి కెనాల్ డబ్లుఎ అధ్యక్షుడు నరెడ్ల బాలకృష్ణారెడ్డి, కోనా శివయ్య, భూక్యా గోపి, పాతనాగులూరు రావులచెరువు ట్యాంకు అధ్యక్షుడు కె పుల్లయ్య, ఉపాధ్యక్షులు ఎస్ రాంబాబు, అడపా రాంబాబు, బసవయ్య, సుబ్బారావు, నందిపాం ఎలీషా తదితరులు పాల్గొన్నారు

## భవానీ దీక్షా విరమణ ఏర్పాట్లను పరిశీలించిన నగర సి పి ఎస్ వి రాజశేఖర్ బాబు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 21 నుండి 25- వరకూ జరుగే భవాణీ దీక్ష విరమణల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి అమ్మవారి దీక్ష స్వీకరించిన భక్తులు దీక్షా విరమణ నిమిత్తం పెద్ద ఎత్తున్న రానున్న భక్తులకు దేవస్థానం చేస్తున్న ఏర్పాట్లును పోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు సోమవారం ఆలయ ఈవో కె ఎస్ రామరావు, ఈఈలు కె వి ఎస్ కోటేశ్వరరావు, టి. వైకుంఠ రావు , డిఈఈ లు మరియు ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి జరుగుచున్న పనుల గురించి చర్చించారు. సీతమ్మ వారి పాదాలవద్ద కేశఖండన శాల పనులు, హోల్డింగ్ పాయింట్లు తదితర ఏర్పాట్లను సమీక్షించి సూచనలిచ్చారు.

## నేటి నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులు

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**:- మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులకు 2025 - 26 సంవత్సరానికి (ఎల్ఎస్డీఎస్) ఈనెల 17, 18 తేదీల్లో మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిన ఉన్నట్లు ఎంపీడీవో సునీతా శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే శిక్షణ కార్యక్రమాలకు మండలంలోని సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలని కోరారు.

# బ్రదర్స్ ఇద్దరితోనూ ఒకేసారి శ్రీలీల సినిమాలు..!



రాఘవేంద్రరావు కొత్త పెళ్లి సందడి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. ఆ సినిమా డిజాస్టర్‌గా నిలిచినా తెలుగు ప్రేక్షకులకు శ్రీలీల నచ్చింది. అందుకే రవితేజకు జోడీగా ధమాకా సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో చాలా సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చాయి. ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుకు జోడీగా త్రివిక్రమ్ దర్శకత్వంలో గుంటూరు కారం సినిమాలో ఈ అమ్మడు నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన మంచి పేరు మాత్రం దక్కించుకుంది. అందుకే ఈ అమ్మడికి మరిన్ని ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు నితిన్‌కి జోడీగా నటించిన రాబిన్‌హుడ్ సినిమా విడులకు సిద్ధంగా ఉంది. సంక్రాంతి కానుకగా ఆ సినిమా వచ్చే అవకాశాలు ఉన్నాయి. రాబిన్‌హుడ్ కాకుండా ఇంకా పలు సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తోంది, మరికొన్ని చర్చల దశలో ఉన్నాయి. ఇటీవలే నాగ చైతన్య హీరోగా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. త్వరలోనే ఆ సినిమా షూటింగ్‌లో శ్రీలీల జాయిన్ కాబోతుంది అంటూ ఆమె సన్నిహిత వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇటీవల నాగ చైతన్యతో నటించేందుకు ఎంపిక అయిన శ్రీలీల అనూహ్యంగా అఖిల్ అక్కినేనితో కలిసి నటించే అవకాశంను దక్కించుకుంది. వినరో భాగ్యము విష్ణు కథ దర్శకుడు మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో అఖిల్ అక్కినేని సినిమా రూపొందబోతుంది. అందుకు సంబంధించిన చర్చలు ముగింపు దశకు చేరుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో రూపొందబోతున్న వీరి కాంబో మూవీలో హీరోయిన్‌గా శ్రీలీలను ఎంపిక చేయడం జరిగిందనే వార్తలు వస్తున్నాయి. ఇదే నిజం అయితే ఒకేసారి ఇద్దరు అక్కినేని బ్రదర్స్‌తో సినిమా చేసే అవకాశం దక్కించుకున్న హీరోయిన్‌గా శ్రీలీల నిలువబోతుంది. శ్రీలీల ఇటీవల పుష్ప 2 లో కిస్సిక్ అంటూ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఐటెం సాంగ్స్‌లో నటించను అంటూనే అల్లు అర్జున్, సుకుమార్‌లపై శ్రీలీల ఆ పాటలో నటించి మెప్పించింది. అల్లు అర్జున్‌తో సమానంగా శ్రీలీల వేసిన డాన్స్‌కి ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ఒక వైపు హీరోయిన్‌గా వరుసగా సినిమాలు వస్తున్న సమయంలో ఐటెం సాంగ్ లో నటించడం అనేది చాలా పెద్ద విషయం. ఆకట్టుకునే అందంతో పాటు మంచి డాన్సర్ కమ్ నటి అయిన శ్రీలీల ముందు ముందు మరింత మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసే అవకాశాలు రావాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. చైతూ, అఖిల్‌ల సినిమాలు వచ్చే ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# 'గేమ్ ఛేంజర్'లో సూర్య పాత్ర అతిపెద్ద సర్‌ప్రైజ్



రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించిన గేమ్ ఛేంజర్ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. సంక్రాంతి కానుకగా విడుదల కాబోతున్న గేమ్ ఛేంజర్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు షురూ అయ్యాయి. షూటింగ్ ఇప్పటికే పూర్తి కాగా, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చివరి దశలో ఉన్నాయి. అతి త్వరలోనే సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీ ఎత్తున యూఎస్‌లో నిర్వహించబోతున్న విషయం తెల్సిందే. ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. సుకుమార్ ముఖ్య అతిథిగా యూఎస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగబోతుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ ఎత్తున పబ్లిసిటీ ఈవెంట్స్ జరుగనున్నాయి. గేమ్ ఛేంజర్ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఈ సమయంలో ఆ అంచనాలను మరింతగా పెంచే విధంగా సీనియర్ నటుడు శ్రీకాంత్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాలోని తన పాత్ర గురించి గొప్పగా చెప్పిన శ్రీకాంత్ కచ్చితంగా ఈ సినిమా ప్రతి ఒక్కరిని మెప్పిస్తుందని హామీ ఇచ్చారు. అంతే కాకుండా ఈ సినిమా రికార్డ్ స్థాయి వసూళ్లు సాధిస్తుందనే నమ్మకంను వ్యక్తం చేశారు. ఈ సినిమాలో ఎస్ జే సూర్య పాత్ర ప్రతి ఒక్కరిని సర్‌ప్రైజ్ చేస్తుంది అంటూ బలంగా చెప్పుకొచ్చారు. ఈ మధ్య కాలంలో ఎస్ జే సూర్య సరిపోదా శనివారం సినిమాలో విభిన్నమైన పాత్రలో నటించారు. ఆ పాత్రను చూసి ప్రతి ఒక్కరు షాక్ అయ్యారు. ఇప్పుడు అదే విధంగా అంతకు మించి అన్నట్లుగా గేమ్ ఛేంజర్‌లోనూ ఆయన పాత్రను చూసి షాక్ అవుతారు అంటూ నమ్మకంగా చెప్పుకొచ్చాడు. బాక్సాఫీస్ వద్ద గేమ్ ఛేంజర్ సినిమా భారీ ఎత్తున వసూళ్లు సాధిస్తుందని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. తాజాగా శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలు ఆ నమ్మకంను మరింతగా పెంచే విధంగా ఉన్నాయి అంటూ మెగా ఫ్యాన్స్‌తో పాటు సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రామ్ చరణ్ ఈ సినిమాలో రెండు విభిన్న పాత్రల్లో నటిస్తున్నారు. మొదటి సారి తండ్రి కొడుకులుగా నటిస్తున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి.

# ప్రతి విద్యార్థి తమ లక్ష్యసాధనకై కృషి చేయాలి

**- విద్యార్థులు, తల్లిదండ్రులలో ప్రేరణ కల్పించిన మాజీ మంత్రి మల్లారెడ్డి**

**- సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థుల పరిచయ వేదిక**




**హైదరాబాద్, డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**సెయింట్ మార్టిన్స్ కాలేజీలో 2024లో బి.టెక్ మొదటి సంవత్సరంలో జాయిన్ అయిన విద్యార్థుల పరిచయ కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమం తొలుత సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కాలేజి మౌలిక సదుపాయాలు, వసతులు, ట్రైనింగ్ మరియు ఉద్యోగాలు మొదలగు విషయములతో కూడిన దృశ్యాల వీడియోతో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ మరియు గ్రూప్ డైరెక్టర్ డా. పి. సంతోష్ కుమార్ పత్రాసర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యం సాధించడానికి కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల బంగారు భవిష్యత్తుకై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్ కోర్సుల గురించి వివరిస్తూ, తమ కాలేజీలో అభ్యసించిన ప్రతి విద్యార్థి బి.టెక్ సర్టిఫికెట్ తోపాటు ఉద్యోగము పొందిన లేఖతో కాలేజీని వీడి వెళుతున్నారని చెప్పారు. సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో బి.టెక్ చదివి 100 శాతం ఉద్యోగ అవకాశాలు పొందిన గత మూడు సంవత్సరాల వివరాలతో "ప్లేస్‌మెంట్ డే" ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఏ విద్యాసంవత్సరంనకు సంబంధించిన కార్యకలాపాలను వాయిదా వేయకుండా ప్రతిరోజూ 2 గంటల సమయాన్ని చదువుకునేందుకు కేటాయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సిహెచ్. మల్లారెడ్డి మాట్లాడుతూ తన ఈ ఉన్నత స్థితికి గల కథను వివరించి విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ప్రేరణ కలిగించారు. ప్రతి విద్యార్థికి తన లక్ష్య సాధనకై పాటించాల్సిన సూచనలను తెలియజేశారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలకు చెందిన ఇంటిలిజెన్స్ కమాండింగ్ అధికారి శ్రీ మక్కువల్ సింగ్ మాట్లాడుతూ ప్రజా వ్యవస్థలో ఇంజినీర్ల ఆవశ్యకత గురించి వివరిస్తూ ప్రతి విద్యార్థి కష్టపడి చదవడంతోపాటు తమ పనిలో నైపుణ్యతను పొందాలని సూచించారు. అదేవిధంగా డిఫెన్స్ సెక్టారులో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గడ్డం చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్లు జి. జయకిషన్ యాదవ్, జి. రాజేశేఖర్ యాదవ్ తో పాటు లెక్చరర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిని ను సన్మానించిన టీ.టీ.డీ సభ్యులు జంగా



**గిద్దలూరు: డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**గుంటూరు పట్టణంలోని చిన్మయ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర యాదవ ఉద్యోగుల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు మెంబర్ శ్రీ జంగా కృష్ణమూర్తి ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి పిచ్చయ్యను ఘన సన్మానం చేశారు. ఈ ఆత్మీయ సదస్సుకు తుపాకుల మోహన్ రావు అధ్యక్షత వహించారు. జంగా.కృష్ణమూర్తి మాట్లాడుతూ... విద్యారంగంలో మొర్రి. పిచ్చయ్య విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని, వీరి సేవలు అభినందనీయమని ప్రశంసించారు. కమిటీ అధ్యక్షులు మోహన్ రావు మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలోను, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ ఎంప్లాయిస్ సొసైటీ రాష్ట్ర బాధ్యులు రామాంజనేయులు యాదవ్, కృష్ణయ్య యాదవ్, గణేష్ బాబు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, రమేష్ యాదవ్, హనుమంత రావు యాదవ్, కోటేశ్వరరావు యాదవ్, జ్ఞానేశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొని దుశ్శాలువలతో,పూలమాలలతో ఘన సన్మానం చేశారు. ఆత్మీయ సదస్సులో పాల్గొని తనను సన్మానించిన కమిటీ కార్యవర్గ సభ్యులకు డాక్టర్ పిచ్చయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

# పాలల్లో ఖర్జూరం కలిపి తీసుకుంటే.. ఖతర్నాక్ బెనిఫిట్స్..!



అసలే చలికాలం.. సీజనల్ వ్యాధులు విచ్చలవిడిగా వేధిస్తుంటాయి. అయితే, ఈ చలికాలంలో జలబు, దగ్గు, వంటి సమస్యలకు అనేకమైన ఇంటి చిట్కాలు ఉన్నాయి. వాటిలో ఒకటి ఖర్జూరం,పాలు.. ఖర్జూరం కలిపిన పాలు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పాలల్లో ఖర్జూరం కలిపి తీసుకుంటే చలిలో ఉపశమనం ఇస్తుంది. మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..పాలు-ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి12, ఇతర ముఖ్యమైన ఖనిజాల నిధిగా పిలుస్తారు. ఈ రెండింటీ కలయిక ఎముకలను బలోపేతం చేస్తుంది. కండరాల పెరుగుదల, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.పాలు-ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి12, ఇతర ముఖ్యమైన ఖనిజాల నిధిగా పిలుస్తారు. ఈ రెండింటీ కలయిక ఎముకలను బలోపేతం చేస్తుంది. కండరాల పెరుగుదల, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.ఖర్జూరంలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని రక్షించే యాంటీఆక్సిడెంట్లు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. పాలలో ఉండే కాల్షియం, ఖర్జూరంలో ఉండే మినరల్స్ కలిసి ఎముకలను బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా పిల్లలు, టీనేజర్లు, వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.ఖర్జూరంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను, మలబద్ధకం, అజీర్ణం, ఇతర జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరంలో ఉండే సహజ చక్కెర శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఖర్జూరంలో ఉండే పొటాషియం రక్తపోటును, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.పాలు, ఖర్జూరం రెండింటిలో యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని బలోపేతం చేసి సంక్రమణ నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. పాలు, ఖర్జూరం రెండింటిలో కేలరీలు, పోషకాలు బరువు పెరగడానికి సహాయపడుతుంది. ఖర్జూరంలో విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తుంది. చెప్పాలంటే చర్మానికి కూడా కొత్త కాంతినిస్తుంది.పాలతో ఎండు ఖర్జూరాలను తీసుకుంటుంటే రోగనిరోధక శక్తిని పెరిగి పవర్ బూస్టరులా పనిచేస్తుంది. రక్తం లోపాన్ని తొలగిస్తుంది. రక్తపోటును నియంత్రించే శక్తి ఖర్జూరాలనుకున్నాయి. దంతాలు, ఎముకలకు మేలు చేస్తాయి. కంటిచూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# ఘనంగా మండల యువజన అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**వలిగొండ: డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**పట్టణానికి చెందిన వలిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన తరువాత మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్నందుకు ప్రవీణ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. వలిగొండ ముద్దుబిడ్డ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తూ వలిగొండ మండల యువజన కాంగ్రెస్ బలో పెత్తనానికి కృషి చేస్తానని అన్నారు.ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా,పరోక్షంగా,సోషల్ మీడియా,ఇతర ఇతర మార్గల ద్వారా నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

# "మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు"

**అడ్డగూడూరు: డిసెంబర్ 16( వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా





అడ్డగూడూరు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డగూడూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి ఆధ్వర్యంలో గాదరి కిషోర్ పుట్టినరోజు వేడుకలను బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి,చిప్పలపల్లి మహేంద్ర నాథ్, వడకల రణధీర్ రెడ్డి,మాదాను అంతోని, గూడెపు పరమేష్,గజ్జెల్లి రవి ,సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, దాసరి బాలరాజు, బైరెడ్డి నర్సిరెడ్డి,బాలెంల బాబు మహాజన్, బాలెంల పరశురాములు,గూడపు నరేష్, బాలెంల అరవింద్, పయ్యావుల రమేష్, బాలెంల అయోధ్య,బాలెంల రామకృష్ణ, ఎలిజాల దయాకర్,మందుల కిరణ్, బాలెంల రాజు, గూడెపు పరమేష్, బాలెంల బాబురావు,పయ్యావుల మహేష్, నీలం నరేష్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీపిఎస్ లో 800 మెగావాట్ల రెండు ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** పాల్వంచ కేటీపిఎస్ లో రెండు 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లను వెంటనే మంజూరు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పాల్వంచ పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాల్వంచలో ఉన్న కొత్తగూడెం ధర్మల్ విద్యుత్ కేంద్రం తెలంగాణకే తలమానికంగా వుండేదని,తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో కేటీపిఎస్ ప్రధాన పాత్ర పోషించిదని అటువంటి కేటీపిఎస్ లో పాత ప్లాంట్లను దశల వారీగా తొలగించడంతో పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు.కొత్త ప్లాంట్ల నిర్మాణం కోసం అవసరమైన సుమారు 500 ఎకరాల భూమి కేటీపిఎస్ లో అందుబాటులో ఉందని,అదేవిదంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు,నీరు అందుబాటులో ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి కేటపిఎస్ కు రెండు 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లను మంజూరు చేయాలని లేనియెడల కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,తాటిపాముల హరికృష్ణ,ఈసం మురళి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు అనిరుధ్ ఎంపిక




**హైదరాబాద్ : డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు ఎల్ అనిరుధ్ ఎంపికయ్యారు .హైదరాబాద్ స్విమ్మింగ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ గిరిధర్ రావు, స్ట్రోక్స్ స్విమ్ స్కూల్ హెడ్ కోచ్ సయెద్ ముఖ్తార్ అహ్మద్ , శ్రీధర్ కోడి , యిలయ్య , ఇంచార్జ్ ప్రసాద్. యాజమాని భరత్ కుమార చెరుకూరి అభినందనలు తెలిపారు. ఎల్ . అనిరుధ్ స్ట్రోక్స్ స్విమ్ స్కూల్ లో వాటర్ పోలో శిక్షణ పొందారు. కోచ్ లుసయెద్ ముక్తార్ అహ్మద్, శ్రీధర్ కోడి తమకు చాలా సంతోషం గా ఉందన్నారు. స్విమ్మింగ్, వాటర్ పోలో, డైవింగ్‌ల జాబితాను ప్రకటించిన తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్.

**9వ తెలంగాణాలో నిర్వహించిన ఎంపిక ట్రయల్స్ నుండి ఎంపికైన క్రీడాకారులు** వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ - 2024 డిసెంబర్ లో జరిగింది. సింగరేణి స్విమ్మింగ్ పూల్ వద్ద, భూపాలపల్లి, వరంగల్. ఎంపికైన స్విమ్మర్లు తెలంగాణ స్టేట్ కు ప్రాతినిధ్యం వహించనున్నారు. తదుపరి పోటీలు 35వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్- 2024లో రాష్ట్రం మునిసిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్, గాంధీనగర్ విజయవాడ , ఆంధ్రప్రదేశ్ లో 27 డిసెంబర్ 2024 నుండి 29 డిసెంబర్ 2024 వరకు నిర్వహించాల్సి ఉంది.

# రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**కాకినాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదాల నివారణ,సైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు,కాకినాడ ఎస్ డిపివో రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో కాకినాడ ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్,ట్రాఫిక్-2 ఎస్సై.ఆర్ వి.రత్నంతో, కాకినాడ సర్పవరంలో ఉన్న వివిఎస్ఎల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ ,రెగ్యులేషన్ పైన, హెల్మెట్ వాడకం పైన, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, (ఆన్ లైన్ మోసాలు, పేక్ లోన్ మోసాలు, ఆన్లైన్ లో జాబ్స్ /వర్క్స్, డిజిటల్ అరెస్టు) "1930, 112,100,1972 కాల్" ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు,తల్లిదండ్రులకు తెలియజేయాలనీ, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి, జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డు ను ఏవిధ ంగా దాటాలి, ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ఉపయోగాలు, వాహనములను అతి వేగముగా నడప డం,మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి, అవగాహనను విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించాము. ఇంకా ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా, అజాగ్రత్తగా,వేగంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురియైన కొన్ని వీడియోలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించాము.

# ఎస్ వి ఆర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వీరులపాడు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** మండలంలోనీ జయంతి గ్రామంలో ఎస్వీఆర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అపూర్వంగా నిర్వహించారు 1982 సంవత్సరంలో 6 నుంచి 10వ తరగతి వరకు గ్రామ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఒక చోట కలవటంతో చాలా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి ఉద్యోగాలు వ్యాపారాలు రీత్యా వేరే వేరే ప్రాంతాల్లో స్థిరపడి వారు చిన్ననాటి మిత్రులను చూసి బావో ద్వేగానికి గురయ్యారు ఒకరినొకరు సెల్ఫీలు ఫోటోలు దిగారు ఆనాడు తరగతి గదిలో చేసిన అల్లర్లు చిలిపి పనులు గుర్తుతెచ్చుకొని కులాసాగా గడిపారు అనంతరం నిత్య ప్రదర్శన చేశారు అలనాటి కాలంలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు ప్రతి విద్యార్థి పాదాభివందనం చేసి వారికి ఘనంగా సత్కరించారు ఆనాటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు భోజనం చేశారు ఈ కార్యక్రమంలో అనాటి ఉపాధ్యాయులు కుంకులకుంట్ల మల్లయ్య, కొనతం సుబ్బారావు, మల్లీ శెట్టి రోశయ్య, ఇప్పల లక్ష్మారెడ్డి, బొజ్జ మలకార్జున రావు, తాడి బోయన స్వరాజ్యం లక్ష్మి, పూర్వ విద్యార్థులు ఇప్పల నాగిరెడ్డి బొంతు శ్రీనివాస్ రెడ్డి మెట్టల కోటిరెడ్డి గువ్వల సత్యనారాయణ పసుపులేటి పుల్లారావు చీరాల భర్త రెడ్డి శివారెడ్డి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై ఎమ్మెస్ కే అర్జున్....





**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** తప్పు చేస్తే శిక్షించడమే కాదు కష్టాల్లో ఉంటే మా వంతు సహకారం అంటూ రక్తదానం చేసిన పెనుగంచిప్రోలు ఎస్సై. ఎం. ఎస్. కె .అర్జున్. వివరాల్లోకెళితే తోరగుంట పాలెం కి చెందిన పుల్లమ్మ అనే మహిళజ్వరం తో బాధపడుతూ ఉండగా అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ కావాలని తెలుసుకున్న ఎస్ఐ అర్జున్ వెంటనే వారిని సంప్రదించి నేను ఇస్తానంటూ ముందుకు వెళ్లి తన రక్తాన్ని దానం చేశారు. ఈ ఒక్క సంఘటన చూసినవారు విన్నవారు ఎస్సై అర్జున్ ని జయహో పోలీస్ అంటూ పొగడ్తలతో ముంచేత్తుతున్నారు. ఇలాంటి పోలీసులే కథ మనకు కావాల్సింది ఇలాంటి వారు ఉంటే "ఫ్రెండ్లీ పోలీస్" కి అర్థం ఉంటుంది అంటూ చూసినప్రజలుమాట్లాడుకుంటున్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరిలో ధీమా కనబడుతుంది - చింతల



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి ఒక్కరిలో ధీమాతో పాటు బీమా కూడా వర్తిస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.చింతల సీతారామయ్య అన్నారు. మండల కేంద్రంలోని పలువురు వికలాంగులకు వారి ఇంటి వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వృద్ధులు, వికలాంగుల తో పాటు కొత్త ఓటర్లు సైతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, సీనియర్ నాయకులు బొల్లం లింగయ్య, జర్నలిస్ట్ మాదల శ్రీనివాసరావు, తెలుగు యువత సభ్యులు గరికపాటి బాలు, వట్టెం. రవీంద్ర, బొల్లం గోపి, గూగుల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన ధనుర్మాస వ్రత మహోత్సవాలు

● స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ధనుర్మాస వ్రత మహోత్సవాల సందర్భంగా హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే గోవింద మాల వేసుకుంటున్న 10 మంది భక్తులకు నూతన వస్త్రాలు బహూకరించారు. సోమవారం ఉదయం 7 గంటలకే గోదా రంగనాథునికి ప్రధాన అర్చకులు చక్రావధానుల సీతారామ చార్యులు పంచామృతాభిషేకం నిర్వహించారు. గోదా రంగ నాథునికి ఇష్టమైన ధనుర్మాస వ్రతాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి గోదా రంగనాథుని అనుగ్రహం పొందాలని అర్చకులు భక్తులను కోరారు.

# ఈనెల 28న అక్కినేని కి స్వరాంజలి




**విజయవాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ప్రముఖ దివంగత చలనచిత్ర నటులు అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకొని ఈనెల 28న స్వరాంజలిని నిర్వహిస్తున్నామని అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమం సర్ సి ఆర్ రెడ్డి కాలేజ్ ఆడిటోరియంలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల కు ప్రారంభమవుతుందని ఘంటసాల స్వరపీటం వ్యవస్థాపక కార్యదర్శి ఎస్. ఎమ్. సుబాని వెల్లడించారు.ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించి పుర ప్రజలందరూ హాజరుకావాలని కార్యక్రమ నిర్వహణ కమిటీ కార్యదర్శి మేతర అజయ్ బాబు సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించబడిన విలేకరుల సమావేశం లో తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవినేని భాస్కరరావు,డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, పోలవరపు దేవ రత్నాకర్ , కొమ్మోజు శ్రీనివాసరావు, ఈటి అర్జున్ రావు, చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ రాజేంద్ర , కూతాడి రమేష్, చానపతి అచ్యుత్, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# సిడాప్ సిఇఓగా బాధ్యతలు స్వీకరించిన పాలడుగు నారాయణ స్వామి



**విజయవాడ, డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, వ్యాపార అభివృద్ధి సంస్థ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఎపి -సీడాప్) ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పాలడుగు నారాయణ స్వామి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు పరిపాలనాభవనంలోని సిడాప్ కార్యాలయంలో సోమ వారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. 2022 నవంబరు నుండి రాజ్ భవన్ లో గవర్నర్ ఉప కార్యదర్శిగా నారాయణ స్వామి వ్యవహరిస్తున్నారు. మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి, శిక్షణా విభాగంలో అంతర్భాగంగా ఉన్న సిడాప్, గ్రామీణ యువతకు అవసరమైన ఉద్యోగ శిక్షణను అందించి వారి ఉపాధికి మార్గం చూపుతోంది. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నిర్వర్తించి గణనీయంగా యువత ఉపాధిని పొందగలిగేలా ప్రయత్నిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నైపుణ్యాభివృద్దికి గణనీయంగా నిధులు తీసుకువచ్చే క్రమంలో తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, 2012 బ్యాచ్ గ్రూప్ 1 అధికారిగా దశాబ్దానికి పైగా అంకితభావంతో నారాయణ స్వామి సేవలు అందిస్తుండగా, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా తన వృత్తిని ప్రారంభించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అనంతపురం డివిజన్‌లో 2020 మే నుండి 2021 జూన్ వరకు, మైలవరం, విజయవాడ డివిజన్లలో 2021 జూలై నుండి 2022 నవంబర్ వరకు పనిచేసారు. అనంతపురం నంద్యాల, చిత్తూరు యూనిట్‌లలో ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్, కడపలో అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిస్టిలరీ అధికారిగా పనిచేసారు. నారాయణ స్వామి అందించిన అసాధారణ సేవలకు గాను అనేక అవార్డులను అందిపుచ్చుకున్నారు. 2016లో చిత్తూరు జిల్లా కలెక్టర్ నుండి కమెండేషన్ సర్టిఫికేట్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమిషనర్ నుండి 2021, 2022లలో మెరిటోరియస్ సర్టిఫికేట్ పొందారు. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును నియంత్రించేందుకు ఇతోధికంగా సేవలు అందించిన పాలడుగు నారాయణ స్వామి ప్రభుత్వం నుండి ప్రశంసలు అందుకున్నారు.

# గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలకు చోటులేదు - ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

● వెల్వడంలో పక్కా డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే





**మైలవరం,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధిలో రాజకీయాలకు చోటులేదనీ,ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తప్ప, మిగతా సమయం అంతా అభివృద్ధిపైనే దృష్టి పెడుతున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో పక్కా డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సోమవారం శంకుస్థాపన చేశారు.వెల్వడం గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రులు దాత డాక్టర్. లకిరెడ్డి హనిమిరెడ్డి తన సొంత నిధుల తో గ్రామంలో నూరుశాతం సిమెంట్ రోడ్లు నిర్మించారని, మిగిలిన పక్కా డ్రైనేజీ లు నిర్మించాలని సంకల్పించా రు.దీనిలో భాగంగా ప్రవాసాంధ్రులు లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి తో కలిసి సోమవారం చేపట్టిన పక్క డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమిపై మమకారంతో తన స్వగ్రామమైన వెల్వడంలో ప్రవాసాంధ్రులు లకిరెడ్డి హనిమిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు.ఇదే స్ఫూర్తితో ఇతర గ్రామాల్లో కూడా ప్రవాసాంధ్రులు ముందుకు వచ్చి వారి స్వగ్రామాల అభివృద్ధికి చేయూతనం దించాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి : తాసిల్దార్ నాగభూషణం



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో సోమ వారం తహశీల్దార్ వి. నాగభూషణం ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నాగభూషణం తెలిపారు. కానుమోలు గ్రామంలో వివిధ దేవస్థానాలకు చెందిన 46 ఎకరాల భూమి చాలా వరకు ఎక్కడుందో ఎవరి ఆధీనంలో ఉందో తెలియని పరిస్థితిలో ఉందని దేవాలయాల పేరున పాస్ బుక్స్ ఇప్పించాలని బాపులపాడు మండల ఎండోమెంట్ ఆఫీసర్ సి ఎచ్ వి ఎస్ సుబ్రమణ్యం పిర్యాదు చేశారు. అలాగే పెరికీడు గ్రామంలో స్మశాన భూమి ఆక్రమణకు గురైందని సర్వే చేసి గ్రామానికి అప్పగించాలని జన సేన నాయకులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కానుమోలు సర్పంచ్ ఈనికేపల్లి సీతమ్మ, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చింతల వెంకట శివ అప్పారావు, దన్నే దుర్గారావు , గరికపాటి ఉమామహేశ్వరరావు, కానుమోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి బొమ్మసాని సుభాష్ కుమార్, వి. ఆర్ ఓ లు జి. శ్రీనివాస రతన్ , గాబ్రియేల్ , జె.సుధారాణి, బాబూరావు , పెరికీడు , కాను మోలు , కె. సీతారాంపురం గ్రామాల సర్వేయర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రబీ పంట సాగు పద్ధతులపై అవగాహన ఉండాలి-డిడిఎ మాధవి లత

● రబీ పంట సాగు పద్ధతులపై వి ఏ ఏ, వి హెచ్ ఏ లకు అవగాహన



**జి.కొండూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** రానున్న రబీ పంట సాగు పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వనరుల కేంద్రం (డి ఆర్ సి), చీఫ్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డిడిఏ మాధవి లత అన్నారు.మండల కేంద్రమై న జి.కొండూరు గ్రామంలోని మండల వ్యవసాయ కార్యాలయం ఆవరణలో మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్ ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గంలోని జి. కొండూరు, ఇబ్రహీంపట్నం, మైలవరం మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు (విఏఏ), గ్రామ ఉద్యాన సహాయకుల (విహెచ్ఏ) కు రబీ పంట సాగులో మెలుకువలపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు డిడిఏ మాధవి లత తో పాటు ఏడిఎ(డి ఆర్ సి) మునీషా, మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ విత్తన శుద్ధి,ఈ క్రాప్, ప్రధానమంత్రి పంటల భీమాపథకం పై (ఫసల్ బీమా యోజన పథకం) రైతుల కు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం మండల వ్యవసాయ అధికారిణి సంధ్యారాణి, ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారిణి శైలజ, ఏఈవొ లు, మూడు మండలాల విఏఏ,విహెచ్ఏ లు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం

● వివిధ పోటీల్లో పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ, బహుమతులు



**నూజివీడు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూరు పట్టణంలో నిర్వహించిన వివిధ పోటీల్లో నూజివీడు త్రివిధ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో భాగంగా వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ విభాగాల్లో తమ పాఠశాల విద్యార్థులు బహుమతులు పొందినట్లు తెలిపారు. పాఠశాల విద్యా ర్థిని భాను జోషిక వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి, Ch సాహితీ వ్యాసరచనలో ద్వితీయ బహుమతి, మరో విద్యార్థిని గీతిక క్విజ్ పోటీలో మూడవ బహుమతి సాధించినట్లు తెలిపారు. బహుమతులు పొందిన విద్యార్థులను జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు అభినందించడంతో పాటు బహుమతులు అందజేశారు. సోమవారం పాఠశాలలో బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

# జి.కొండూరు ఎంపిడివో గా స్వతంత్ర చార్జ్ తీసుకున్న అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్





**జి.కొండూరు:డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** డిసెంబర్ 16 వ తేదీ నుంచి 16 జనవరి 2025 వరకు నెలరోజులపాటు ఎన్టీఆర్ జిల్లా, జి. కొండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వతంత్ర చార్జ్ గా అసిస్టెంట్ కలెక్టర్ హోదాలో ట్రైనీ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (IAS) అధికారి శుభం నోఖ్వాల్ సోమవారం ఉదయం చార్జ్ తీసుకున్నారని స్థానిక ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్ తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా స్వతంత్ర చార్జ్ తీసుకున్న శుభం నోఖ్వాల్ అనంతరం మండలంలోని వివిధ శాఖల అధికారులతో కలిసి PGRS (పబ్లిక్ గ్రీవీన్స్ రిడ్రెసల్ సిస్టమ్)వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. స్వతంత్ర హోదాలో ఎంపీడీవోగా విధులు చేపట్టిన శుభం నోఖ్వాల్ (IAS) ను ఇంచార్జ్ ఈవోపీఆర్ అండ్ ఆర్ డి మరియు జి.కొండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి-1, డిప్యూటి తహశీల్దార్ విజయ్ కుమార్ మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండల మహిళా సమైక్య సర్వ సభ్య సమావేశం




**ఆగిరిపల్లి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఈరోజు15 వ ఆగిరిపల్లి మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ మీటింగ్ ) ఏపిఎం దయాల రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ జనరల్ బాడీ మీటింగ్ కి మండల సమైక్య అధ్యక్షురాలు కోటా శిరీష అధ్యక్షత వహించారు ఈ జనరల్ బాడీ మీటింగ్ లో ఆగిరిపల్లి మండల సమైక్య పాలకవర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్షురాలిగా గోళ్ళ శాంత కుమారి (ఈదర ) కార్యదర్శిగా సయ్యద్ బషీర్(అగిరిపల్లి ) కోశాధికారిగా పామర్తి శివ రేవతి (తోటపల్లి ) ఉపాధ్యక్షురాలుగా సుంకర కరుణ కుమారి (అగిరిపల్లి ) సహాయ కార్యదర్శిగా బొడ్డు ప్రవళిక (ఈదులగూడెం ) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతనంగా మండల సమైక్య పాలకవర్గంగా ఎంపిక కాబడిన సభ్యులు ను ఆగిరిపల్లి టిడిపి నాయకులు చిట్నేని శివరామకృష్ణ , ఆరేపల్లి శ్రీనివాసరావు , దొండపాటి ఏసు పాదం , ఏపీఎం దయాల రాజశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో 43 గ్రామ సంఘం ప్రెసిడెంట్లు,వి. ఏ.ఓ.లు,స్త్రీనిధి మేనేజర్ ఎం.గోపి గారు సీసీ లు దివ్య, హుస్సేన్ బి, లక్ష్మి, రజిత, రాంబాబు పాల్గొన్నారు

# జనసేనలో చేరిన పలు నీటి సంఘాల అధ్యక్షులు, టీడీపీ నేతలు



**కోడూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** కోడూరు మండలం లోని పలు సాగునీటి సంఘాల అధ్యక్షులు టీడీపీ నేతలు సోమవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. కోడూరు మండలం సాలెంపాలెం సాగునీటి సంఘ అధ్యక్షులు బడే భావన్నారాయణ, వీ.కొత్తపాలెం సాగునీటి సంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, రామకృష్ణాపురం నీటి సంఘం అధ్యక్షులు దేవన బోయిన వెంకటేశ్వరరావు, ఉల్లిపాలెం నీటి సంఘం అధ్యక్షులు ఇంజినేని శివాజీ, టీడీపీ నాయకులు కాగిత రామారావు, మల్లా వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పూతబోయిన కరుణకుమార్, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**కోడూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామాలలో అధ్వానంగా ఉన్న రహదారులను నిర్మించి గ్రామపంచాయతీలలో సుపరిపాలన అందించటమే లక్ష్యంగా పనిచేస్తుందని కోడూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు బండే శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కోడూరు మండల పరిధిలోని సాలెంపాలెం గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మిస్తున్న 300 మీటర్ల సీసీ రోడ్డునిర్మాణ పనులను స్థానిక నేతలతో కలిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొప్పనాతి సత్యనారాయణ, అప్పికట్ల రవీంద్రబాబు, మోకా యానాదిరావు,గోగినేని సోమశేఖర రావు, బండే వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి పోటీలు..

● అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్ కృష్ణా







**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మాస్టర్స్ ఆథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో రెండు రోజులపాటు నిర్వహించిన పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కృష్ణా జిల్లా జట్టు సొంతం చేసుకుంది. నెల్లూరు, విజయ నగరం జిల్లాలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. పురుషుల విభాగంలో ఛాంపియన్ ట్రోఫీని కృష్ణా జిల్లా క్రీడాకారులు దక్కించుకోగా, మహిళల విభాగంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా క్రీడాకారిణులు సాధించారు. స్టేడియంలో జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి వరప్రసాద్, స్టేడియం సంయుక్త కార్యదర్శి కే. రంగప్రసాద్ టీడీపీథ నేతలు గుత్తా శివరామకృష్ణ (చంటి), అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అప్పలస్వామి ఇంటర్నేషనల్ తఖోఖో రిఫరీ మడక ప్రసాద్ మరియు నిర్వాహకులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పోటీలలో ఫైనల్ విజేతలు.. :** 5 (ఐదు) కిలోమీటర్ల నడక పోటీల్లో పురుషుల విభాగంలో విశాఖ జిల్లాకు చెందిన 75 ఏళ్ల డి. వి. ఎస్ భాస్కర రాజు బంగారు పతకం పొందారు. మహిళల విభాగంలో కృష్ణా జిల్లాకు చెందిన 45 ఏళ్ల జ్యోతిరెడ్డి బంగారు పతకం గెలుచుకున్నారు. 1500 మీటర్ల పరుగు పందెం పోటీల్లో కృష్ణా జిల్లాకు చెందిన 50 ఏళ్ల ఎం. ఎస్. రాజు, మహిళల్లో నెల్లూరు జిల్లాకు చెందిన 60 ఏళ్ల పి. కోటేశ్వరమ్మ పసిడి పతకాలు సాధించారు. 400 మీటర్ల పరుగు పందెంలో కృష్ణా జిల్లాకు చెందిన సీహెచ్ అప్పలస్వామికి, నెల్లూరు జిల్లాకు చెందిన 70 ఏళ్ల లక్ష్మమ్మ బంగారు పతకాలు పొందారు. హేమర్ త్రో మహిళా విభాగంలో విజయనగరం జిల్లాకు చెందిన 45 సంవత్సరాల వి. సుబ్బలక్ష్మి ప్రథమ బహుమతి పొందారు.

# రాష్ట్రంలో ధర్మబద్ధ పాలనకు సీఎం చంద్రబాబు తెరలేపారు..

● ఆదిశగానే నీటి సంఘాల ఎన్నికలు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ● నియోజకవర్గ పరిధిలోని నీటి సంఘాల కమిటీలను అభినందించిన ఎమ్మెల్యే రాము ● రైతుల అవసరాలను గుర్తించి.. అందరం కలిసి ముందుకు వెళదాం..





**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ధర్మబద్ధ పాలనకు సీఎం చంద్రబాబు తెరలేపారని.. ఆ దిశగానే నామినేషన్ పద్ధతిలో కాకుండా నీటి సంఘాలకు ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికలు నిర్వహించారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మొన్న జరిగిన నీటి సంఘాలు ఎన్నికల్లో విజయం సాధించిన గుడివాడ నియోజకవర్గ పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులను రాజేంద్రనగర్లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు లు అభినందించారు. ఈ సందర్భంగా నీటి సంఘాల అధ్యక్షులను ఎమ్మెల్యే రాము సత్కరించారు. రైతుల అవసరాలను గుర్తించి మనమందరం కలిసి వారి సమస్యలను పరిష్కరించేలా ముందుకు వెళదామని నీటి సంఘాల అధ్యక్షులతో ఎమ్మెల్యే రాము అన్నారు. ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అని పేరు తీసుకొచ్చేనేలా నీటి సంఘాలన్నీ రైతులకు మంచి చేసేలా పని చేయాలని సూచించారు. రైతులు మనపై మనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనందరం కలిసికట్టుగా పని చేద్దామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, గుడివాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, తమిరిశ పెదబాబు, చాట్రగడ్డ రవి, జనసేన నాయకులు పేర్ని జగన్, గుడివాడ రూరల్ మండలం నీటి సంఘాల అధ్యక్షులు నీలపాల శేషుబాబు, చలసాని శ్రీధర్, లింగంనేని వీర బసవయ్య, నూతక్కి వెంకట. బసవ కుంటుంబరావు, చలమలశెట్టి ఉమామహేశ్వరి గుడ్లవల్లేరు మండల నీటి సంఘాల అధ్యక్షులు అడుసుమిల్లి సీతారామప్రసాద్, శాయన వీరసూర్యప్రసా దరావు, బొప్పన సుభాష్‌చంద్రబోస్, బొర్రా మల్లేశ్వరరావు, పాలేటి ఆంజనేయులు, వీరమాచనేని నాగజయరాం, వెంకటనారాయణ, పరసా పోతురాజు, పామర్తి శ్రీరామమూర్తి, వడ్లమూడి దేశ్పతి నందివాడ మండల నీటి సంఘాల అధ్యక్షులు ఆతుకూరి వెంకట రమణరాజులు, కలపాల వెంకట వీరభద్రరావు, సరిపల్లి ఉమామహేశ్వరరెడ్డి, యార్లగడ్డ రవిబాబు, నంబూరి రాకేశ్, అద్దాల కరుణాకరరావు, బి. ఏసుబాబు, తాడిపర్తి సురేశ్, పమిడి పెంటయ్య, పాలడుగు నానారావు, పలువురు కూటమి పార్టీల నాయకులు నీటి సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా విశ్వవిద్యాలయ అంతర కళాశాలల పురుషుల ఖో-ఖో విజేత ఏ. ఎన్. ఆర్. కళాశాల జట్టు..



**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** కృష్ణా విశ్వవిద్యాలయ అంతర కళాశాలల పురుషుల ఖో-ఖో పోటీలు టి.ఎస్.ఆర్. అండ్ ఈ.ఆర్.ఆర్. పామర్రు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వారు నిర్వహించగా ఏ.ఎన్.ఆర్.కళాశాల పురుషుల ఖో-ఖో జట్టు మొదటి స్థానం సాధించారని, టోర్నమెంట్లో విశేష ప్రతిభ కనపరచిన సిహెచ్. వి.వి.ఎన్. గణేష్, థర్డ్ బి.ఎ., పి. నవీన్ కుమార్, ఫస్ట్ బి.ఎస్.సి., జి. భార్గవ్, థర్డ్ బి.ఎస్.సి., కె. శివరామ్, సెకండ్ బి.ఎస్.సి., కె.జంపయ్య ఫస్ట్ బి.ఎ., వీరు తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో జరుగు సౌత్ జోన్ ఖో-ఖో పోటీలకు కృష్ణా యూనివర్సిటీ తరపున పాల్గొంటారనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ అధ్యక్షులు యల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుడివాడలో ఫించనుదారుల దినోత్సవము..

**వేదిక.. : ఎన్.జి.ఓ హెూమ్, పోస్టాఫీస్ రోడ్, గుడివాడ.. మధ్యాహ్నం 3గంటలకు..**

**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గుడివాడ శాఖ ఆధ్వర్యంలో డిఎస్ నకారా గారు పెన్షనర్ల హక్కులకై సుప్రీం కోర్టులో ప్రభుత్వ విధానాలపై విజయం సాధించిన జడ్జిమెంట్ దే సందర్భంగా ప్రతి సంవత్సరం 17 డిసెంబర్ నిర్వహించే "జాతీయ పెన్షనర్ల దినోత్సవం" 22వ వార్షికోత్సవము మరియు సర్వసభ్య సమావేశము రేపు అనగా మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు గుడివాడ -ఎన్జీవో హెూం ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గుడివాడ అధ్యక్షులు భవిరి శంకర నాథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా.. అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, గుడివాడ కె.ఆర్.ఎం సింగ్, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ బి. ముకుంద్ రాజ్, ఉప ఖజానా అధికారి బి. జ్యోతేశ్వరరావు, కోస్టల్ బ్యాంక్ మేనేజర్ వి. ప్రసాద్ మరియు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు పెద్దిరెడ్డి సీతారామయ్య, పలువురు అతిథుల సమక్షంలో నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన (1949వ సంవత్సరం లో జన్మించిన) సభ్యులయిన 47 మందిని సత్కరించనున్న క్రమంలో.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరూ విధిగా హాజరై జయప్రదం చేయవలసిందిగా భవిరి శంకర్ నాథ్ కోరారు.

# జి.కొండూరులో సెమీ క్రిస్మస్ వేడుకలు







**జి.కొండూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి. కొండూరులోని సిఎస్ఐ చర్చి ఆవరణలో ఆదివారం రాత్రి గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ రూరల్ మండలం అంబాపురం డీనరీ చైర్మన్ సిహెచ్. జయరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు బోధనలను అనుసరించి ఆయనవలె శాంతి ,ప్రేమ దయ, క్షమా గుణం కలిగి ఉండాలని అన్నారు. క్రిస్మస్ అంటే ప్రతి ఇంటిలో వెలుగులు ఉండాలని అలాగే ప్రతి ఒక్కరు శాంతియుతంగా జీవించాలని కోరారు. అనంతరం బేతపూడి బ్రదర్స్ ఏర్పాటు చేసిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ని గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పలువురు ఆవిష్కరించారు. అంతకుముందు క్రిస్ మస్ కేక్ ను డీనరీ చైర్మన్ జయరాజ్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సండే స్కూల్ పిల్లలు, యువతీ, యువకులు నిర్వహించిన పలు క్రైస్తవ గీతాలు, నృత్య రూపకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ, సినాడ్ సభ్యురాలు సిహెచ్ సలోమి,సంఘ కాపరి వై.రాజు,సంఘ పెద్దలు, స్త్రీల మైత్రి సభ్యులు యూత్ కమిటీ వారు పెద్ద సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నా రు.

# మానవతా సేవా సంస్థ, గుడివాడ వారీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..






**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** సోమవారం శూరపునేని జయప్రద గారి 13వ వర్ధంతి గుడివాడ లోని అన్నా క్యాంటీన్ నందు 450 మందికి భోజన సదుపాయము.. వారీ కుమారుడు కోడలు రాజగోపాల్ శ్రీ లక్ష్మీ ల సౌజన్యముతో సోమవారం మధ్యాహ్నము 12 గంటలకు అన్నదాన కార్యక్రమం గుడివాడ లోని ఏజీ కే స్కూల్ ప్రక్కన గల అన్న క్యాంటీన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ మానవత స్వచ్ఛందసేవా సంస్థ గుడివాడ దండమూడి సీతారామస్వామి, కోశాధికారి ఘంటా చంద్రశేఖర రావు, జాయింట్ సెక్రెటరీ చలువాది మోహనరావు, కార్యవర్గ సభ్యుడు బి రాధా కృష్ణ, అడ్వైజరీ బోర్డు సభ్యుడు మెరుగుమాల బ్రహ్మయ్య, కోన రామారావు, రాఘవ మాస్టారు, ఏ జి కె హై స్కూల్ హెడ్ మిస్ట్రెస్ లక్ష్మీ నరసమాంబ గారు, రాజగోపాల్ ఆయన సతీమణి శ్రీ లక్ష్మి ఇతర సభ్యులు అన్నదాన విశిష్టత తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జయప్రద గారి ఆత్మ సద్గతి కలగాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కోరుకుంది..

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు దోహదం

● కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ఎంతగానో దోహద పడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ కోటా ఉద్యోగాలలో రిజర్వేషన్ కోల్పోతున్నారని, రాష్ట్ర విద్యార్థులకు విద్యా, ఉద్యోగాలలో ఉత్తమ ఫలితాలు అందజేయడానికి తాను కృషి చేస్తానని తంగెళ్ల ఉదయ శ్రీనివాస్. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థకు గతంలో అనేక విశ్వవిద్యాలయాలు అనుమతులు మంజూరు చేసారని, మరింత సమర్థవంతంగా మన రాష్ట్రంలో ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధి కొరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాలయాలు, పాఠశాలలు , కళాశాలలు ,ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ బోధన ద్వారా విద్యార్థులలో శారీరక, మానసిక ధృఢత్వం తో పాటు యోగా, మెడిటేషన్, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని ఆయన చెప్పారు. ముఖ్యంగా ఉన్నత విద్యా విభాగాల్లోనూ, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు,డెంటల్ కాలేజీలు,ఫార్మసీ కళాశాలల విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ అవసరం అనీ వీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అనుబంధంగా గల అన్ని కళాశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలు ప్రారంభించుటకు అనుమతులు మంజూరు చేసారని, అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు,లక్ష్యాలకు అనుగుణంగా విద్య, ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా, అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . త్వరలోనే రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ద్వారా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఉన్నత విద్యా ఉద్యోగాలలో రిజర్వేషనుకై జి.ఓ విడుదల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరతానని తెలిపారు. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను అమలు చేయడంలో తాను కృషి చేస్తానని పార్లమెంటు సభ్యులు ఉదయ శ్రీనివాస్ తెలిపారు అలాగే సంస్థ రాష్ట్ర నోడల్ అధికారి మహమ్మద్ హబీబ్ బాషాకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర యూత్ , స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ అనుమతితో సెంట్రల్ టీం ద్వారా నియమితమైన హిందుస్తాన్ స్కౌట్ అండ్ గైడ్స్ స్టేట్ కో-ఆర్డినేటర్ మహమ్మద్ హబీబ్ బాషా తెలిపారు

# వైభవపేతంగా ప్రారంభమైన ధనుర్మాసం మహోత్సవములు



**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** వార్షిక ధనుర్మాస మాస మహోత్సవ కార్యక్రమం లో భాగంగా సోమవారం నుంచి 2025 జనవరి 14వ తేదీ వం-కు నిర్వహించనున్నట్లు.. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 04.30 నిమిషాలకు సంకీర్తన 6 గంటల 44 నిమిషములకు తీర్థపు బింది, వ్రత ఆరంభం భక్తుల కోలాహలం మధ్య మేళతాళములతో వేదమంత్రములతో నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనుర్మాస కర్తలు అయినటువంటి చలసాని ఇందిర రమణారావు వారి యొక్క ప్రసంగాన్ని తెలియజేసి.. ధనుర్మాసం యొక్క విశిష్టతను గురించి భక్తులకు వివరించారు. ఆండాలు గోస్ట్ సభ్యులచే తిరు-ప్పావై పఠణం మరియు 7.30 నిమిషాల నుంచి అర్చక స్వామి వేదాంతం అప్పచార్యులు చే అష్టోత్తర శతనామార్చిన శాతుమరై మరియు తీర్థప్రసాద్ గోష్టి నిర్వహించడం జరిగినది అని, ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో ప్రజలు భక్తులు విరివిగా పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల కృపలకు పాత్రులకు కావలసిందిగా ఈ.వో వేణు గోపాలరావు కోరారు.

# నేతాజీ నగర్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ పరిష్కరించాలని ప్రజావాణిలో వినతిపత్రంను అందజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్




**హైదరాబాద్,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో సిసి రోడ్లు ఎక్కడెక్కడ వేయాలో వాటి గురించి మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల గురించి జీహెచ్ఎంసి ప్రజావాణి లో సంబంధిత అధికారులకు సమస్యలను వివరించి ఇంకా ఏ సమస్యలు ఉన్నాయో వాటి పరిష్కారం గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నేతాజీ నగర్ లో ప్రధాన సమస్య మురుగునీరు ఔట్లెట్ డ్రైనేజీ నీరు అవుట్ లెట్ కాలనీలో పెద్ద నాలా నిర్మాణం జరుగుతుంది. దానికి ఆక్టివేట్ ఇవ్వాలని ప్రజావాణిలో దరఖాస్తు పెట్టడం జరిగింది. ఈ ప్రజావాణిలో ప్రధానంగా వీధిలైట్లు మరమ్మతు చేయాలి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి సిసి రోడ్లు పనులు పూర్తి చేయాలని వీధి వీధిలైట్లు చాలా రోజుల నుంచి చాలా గల్లీలో వెలగట్లేదు వీధిలైట్లు మరమ్మత్తులు చేయాలని నల్లగండ్ల చెరువు నుండి పెద్దనాల నిర్మాణం జరుగుతుందన్నారు. నేతాజీ నగర్ కాలనీకి ఆనుకొని ఉండడం వల్ల అవుట్లెట్ కూడా ఇవ్వాలి అని అడగడం జరిగింది నేతాజీ నగర్ లో ఔట్లెట్ లేక మురుగునీరు నిలబడి ఈగలు దోమలు విజృంభిస్తున్నాయి తద్వారా జనాలు చాలా కాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ దేవి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దోమల ఈగల వల్ల విష జ్వరాలు ప్రబులుతున్నాయనీ, కానీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు పెద్దనాలకి ఔట్లెట్లు మూడుచోట కల్పించాలని అడిగారు. ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, శారద, మోహన్ చారి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కోడింగ్ నైపుణ్యాలు మెరుగుతోనే ఉపాధి అవకాశాలు..



**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఎం.సి.ఎ. డిపార్టుమెంటు ఆధ్వర్యంలో కోడింగ్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథి ఉపన్యాసకులుగా ఆస్ట్రేలియాలో ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలో టెక్ లీడ్ గా పని చేస్తున్న ఎం.డి. అన్నీస్ భాను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కోడింగ్ ఎలా వ్రాయాలి దానిలోని మెలకువలు, అలాగే కోడింగ్ నేర్చుకొనడం వలన ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని విద్యార్థులకు వివరించారు. కోడింగ్ కు సంబందించిన కొత్త సాంకేతికాలైన పైథాన్ ప్రోగ్రామింగ్, జావా, డేటా సైన్సు, డే-వాబ్స్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, మెషిన్ లెర్నింగ్ ప్రస్తుత కాలములో చాలా ప్రాముఖ్యత కలిగినవని, కనుక విద్యార్థులు వీటిలో కోడింగ్ నైపుణ్యము సాదించడం వలన దేశ, విదేశాలలో చక్కటి ఉద్యోగ అవకాశాలు వున్నాయని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.సి.ఎ. డిపార్టుమెంటు విభాగాధిపతి సిహెచ్. మల్లిక ఎం.సి.ఎ. అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఎం.డి. అన్నీస్ భాను ని ఘనంగా సత్కరించారు.

# శ్రీగంగా పార్వతీ సమేత కొండేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకం, క్షీరాభిషేకం



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** స్వామివారి జన్మ నక్షత్రం అరుద్ర నక్షత్రం పురస్కరించుకుని బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో కొలువైన శ్రీగంగా పార్వతీ సమేత కొండేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఉదయం నుంచి ఏకాదశ రుద్రాభిషేకం , క్షీరాభిషేకం, సువర్ణ జలాభిషేకాలు విశేషమైన పూజలు అభిషేకాలు నిర్వహించారు. రాత్రి స్వామివారికి శాంతి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్, మిడ్డేమిల్స్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి



**నూజివీడు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్, మిడ్డేమిల్స్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని, తక్షణమే వారి సమ-స్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐసీటియు, అయ్యర్లా ఆధ్వర్యంలో నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీవోకు అర్జి సమర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి పుల్లారావు మాట్లాడుతూ పాఠశాలలో శానిటేషన్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికీ ఆరు నెలలుగా వారికి జీతాలు చెల్లించక పోవడంతో అర్ధాకలితో విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిడ్ డే మీల్స్ కార్మికులకు గత ప్రభుత్వంలో 3000 రూపాయలు గౌరవ వేతనంగా ఇచ్చారని, నేడు కూటమి ప్రభుత్వం వెయ్యి రూపాయలు కటింగ్ పెట్టి కేవలం 2000 రూపాయలు గౌరవ వేతనంగా చెల్లించడం దారుణమన్నారు. నిత్యవసర ధరలు పెరిగటంతో ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు సరిపోక అప్పులు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్న మిడ్ డే మీల్స్ కార్మికులకు పెరుగు తున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు, గౌరవ వేతనం పెంచాల్సింది పోయి, వారికి ఇస్తున్న వేతనంలో కోత పెట్టడం సంపద సృష్టి సృష్టిస్తామని అధికారం లోకి వచ్చిన పాలకులకు తగదన్నారు. అకారణంగా తొలగించిన మిడ్ డే మీల్స్, శానిటేషన్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, ఆరు నెలలుగా మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్న శానిటేషన్ కార్మికులకు రావలసిన జీతాలు చెల్లించాలని, మిడ్ డే మీల్స్ కార్మికులకు కటింగ్ పెట్టిన వెయ్యి రూపాయలు వెంటనే చెల్లించాలనిడిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కీమ్ వర్కర్ లందరికీ నెలకు 18000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ లిమిటేషన్ జిల్లా కార్యదర్శి డి హరినాథ్, ఏ సి టి యు జిల్లా నాయకులు వేముల బక్కయ్య, పరికల కళావతి, బి ఆనందరావు, బి అరుణ కుమారి, పి విజయ కుమారి, బి సీతామ హాలక్ష్మి, టి కృష్ణవేణి, షేక్ గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, MACHILIPATNAM**
**I.P. No. 1/2021**

**Between :-**
నందం రామ చక్రం ... పిటిషనర్
మరియు
పోలాబత్తిన వేణుగోపాలస్వామి మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు

1. పోలాబత్తిన వేణుగోపాలస్వామి S/o. కన్నా, హిందూ, వయస్సు : 40 సం.లు, డోరు నంబరు 1/518, కాలేఖాన్ పేట, మచిలీపట్టణం, కృష్ణాజిల్లా.
2. ములక రవీంద్రనాథ్, ఫ్లాట్ నెంబరు 501, జెవెలరీ పార్క్, పోతేపల్లి, బందరు మండలము, మచిలీపట్టణం, కృష్ణాజిల్లా.

పై నెంబరు I.P. లో పిటిషనర్ తనను ఇన్సాల్వెంట్ గా డిక్లేర్ చేయాలని కోర్టులో కేసు వేయగా 1 మరియు 2 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేసినందున శ్రీయుత కోర్టు వారు మీకు సమన్లు జారీ చేయు నిమిత్తం ది. 20-12-2024వ తేదీకి వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున మీరు ది. 20-12-2024 తేదీ ఉదయం గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారాగా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
కూర్మా సాయి సుదర్శన్
పిటిషనర్ తరపున అడ్వకేట్
మచిలీపట్టణం.
16-12-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188